RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



03 జూన్ 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:3

## జరిగిన తప్పుల్ని సరిదిద్దుతాం

**రాష్ట్రాన్ని గాడిలో పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది**

**ఇది నల్లేరుపై నడక కాదు**

**ప్రజల ఆకాంక్షలే మా ప్రభుత్వ అజెండా**

**పునర్ నిర్మాణ దిశగా ముందుకు కదిలాం**

**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఎగరేసిన ముఖ్యమంత్రి**



డిసెంబర్ 7, 2023న మేం బాధ్యతలు స్వీకరించిన క్షణం నుంచి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రయత్నం మొదలు పెట్టాం. మేం బాధ్యతలు చేపట్టే నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. జరిగిన తప్పిదాలను సరిదిద్ది రాష్ట్రాన్ని గాడిన పెట్టాల్సిన బాధ్యత మాపై ఉంది. ఇది నల్లేరుపై నడక కాదని మాకు తెలుసు. అయినా ప్రజల ఆకాంక్షలనే ప్రజా ప్రభుత్వ ఎజెండాగా తెలంగాణ పునర్నిర్మాణం దిశగా ప్రయత్నిస్తూ ముందుకు కదిలాం... అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం సికింద్రాబాద్ లోని పరేడ్ గ్రౌండ్‌లో సీఎం జాతీయ జెండాను ఎగరేశారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి ఆయన ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.. విద్యార్థులు-యువకులు, ఉద్యోగులు-మహిళలు, మేధావులు, కవులు-కళాకారులు, సకలజనులు ఉద్యమించి ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చుకున్న రోజు... ఇది మనందరం గర్వించదగిన రోజు. ఈ సందర్భంగా నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. రాష్ట్ర ప్రజల కలను నిజం చేసిన సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలుపుకుంటూ తెలంగాణ అమర వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నానని చెప్పారు. స్వేచ్ఛ,సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం దశాబ్దాలుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నం. రాష్ట్రం ఏర్పడి పదేళ్లు గడిచినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. అందుకే పదేళ్ల ఆధిపత్యాన్ని తిరస్కరించి ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. కట్టుబానిసత్వాన్ని, వెట్టిచాకిరీని తెలంగాణ సమాజం సహించదు. అందుకే ప్రజా ప్రభుత్వంలో ప్రజల ఆలోచనలే మా ఆచరణగా ముందుకు వెళుతున్నాం. గత పదేళ్లలో నిర్వీర్యమైన వ్యవస్థలను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నాం. నిర్లక్ష్యానికి గురైన యూనివర్శిటీలకు వీసీలను నియమించాం. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యా కమిషన్, వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేసుకున్నాం. సమాచార కమిషనర్లను, లోకాయుక్త, %ు=జ% సభ్యులను నియమించుకుని, వ్యవస్థలు స్వతంత్రంగా పనిచేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.



తెలంగాణ సమాజానికి పునాది మహిళలే. అందుకే కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే ఉక్కు సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోందని సీఎం చెప్పారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇందిరా మహిళా శక్తి మిషన్ పాలసీని ఆవిష్కరించుకున్నాం. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్లు సున్నా వడ్డీ రుణాలను పంపిణీ చేశాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించే పనులను అమ్మ ఆదర్శ కమిటీలకు అప్పగించామని గుర్తు చేశారు. దేశంలో అదానీ, అంబానీలతో పోటీ పడేలామహిళా స్వయం సహాయక సంఘాలతో సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయించాం. పెట్రోల్ బంకులు, పాఠశాలల నిర్వహణ, యూనిఫాంల కుట్టుపనితో పాటు మహిళా శక్తి క్యాంటీన్లను నిర్వహించేలా మహిళలను ప్రోత్సహిస్తున్నాం. తాము తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించేందుకు అంతర్జాతీయ మార్కెట్ లో మహిళా సంఘాలు పోటీ పడేలా హైటెక్ సిటీ పక్కన శిల్పారామంలో 100 ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను ఏర్పాటు చేశామని వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడమే కాదు, ఆ బస్సులకు వారిని యజమానులుగా మార్చే కార్యక్రమాలను చేపట్టాం. మహిళా సంఘాల ద్వారా 600 బస్సులు కొనుగోలు చేయించి.. ఆర్టీసీకి అద్దెకు ఇచ్చే ఆలోచన చేశాం.

మిగతా 2లో




తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ గారికి ప్రతేక ధన్యవాదములు తెలుపుతూ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా పోస్టర్ ఆవిష్కరణ చేసిన PCC అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్

## తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీ భవన్ లో ఘనంగా వేడుకలు.

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మహేష్ కుమార్ గౌడ్



టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సేవాదల్ చైర్మన్ జితేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అనిల్ యాదవ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, అమీర్ అలీఖాన్, బలమురి వెంకట్, వర్కింగ్ ప్రెసిడెంట్ గీతారెడ్డి, మాజీ ఎంపీ లు అంజన్ కుమార్ యాదవ్, వి.హనుమంతరావు, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ లు నూతి శ్రీకాంత్, మెట్టు సాయి కుమార్, అజ్మత్, కొత్వాల్, తహర్ బీన్ అహ్మదాని తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజానీకానికి రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలుపుతూ టిపిసిసిఅధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ

తెలంగాణ స్వరాష్ట్ర సాధన

ఆరు దశాబ్దాల నిరీక్షణకు తెరదించిందీ కాంగ్రెస్ పార్టీ.

ఎన్నో ప్రాణత్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది.

ఇంధిరమ్మ ఆశయాలకు న్యాయం జరిగిందీ తెలంగాణ ద్వారా.

పునర్నిర్మాణ దిశగా కాంగ్రెస్ పాలన

బీఆర్ఎస్ పదేళ్ల ఆర్థిక విధ్వంసాన్ని అధిగమిస్తూ%ొ

సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమం బాటలో తెలంగాణ.

అభివృద్ధి, సంక్షేమం ు రెండు కళ్ల సిద్ధాంతంతో పాలన సాగుతోంది.

సామాజిక న్యాయం కాంగ్రెస్ సంకల్పం

శాస్త్రీయ కులగణన, బీసీలకు 42% రిజర్వేషన్లు.

ఎస్సీ వర్గీకరణతో దేశానికే మార్గదర్శకం.

దేశవ్యాప్తంగా కుల సర్వే జరగాలన్న రాహుల్ గాంధీ ఆకాంక్ష.

ఒక్క ఏడాదిలోనే 65,000 ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది

రాజీవ్ యువ వికాస్ ద్వారా 5 లక్షల యువతకు ఆర్థిక సాయం.

మహిళా సాధికారత దిశగా మహాలక్ష్మి పథకం ప్రారంభం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు 50 లక్షల కుటుంబాలకు లబ్ధి.

రూ.500 గ్యాస్ సబ్సిడీ 40 లక్షల కుటుంబాలకు ఉపశమనం.

రైతుల సంక్షేమం కోసం రూ. 21,000 కోట్ల రుణమాఫీ తో 25 లక్షల రైతులకు ఉపశమనం.

రూ.500 వరి బోనస్ తో సన్న బియ్యం ఉత్పత్తి పెరుగుదల.

2.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్య దిగుబడితో దేశంలో ప్రథమ స్థానంలో తెలంగాణ.

### తెలంగాణ ప్రజలకు ప్రధాని శుభాకాంక్షలు

న్యూఢిల్లీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలిపారు. . జాతీయ పురోగతికి అవిరళమైన కృషి చేసినందుకు ఈ రాష్ట్రం ప్రసిద్ధి చెందింది. గత దశాబ్దంలో, రాష్ట్ర ప్రజల 'జీవన సౌలభ్యాన్ని' పెంచడానికి ఎన్డీఏ ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రజలకు విజయాలు,సంపదలు కలిగేలా ఆశీర్వాదాలు లభించాలని కోరుకుంటున్నానని అయన అన్నారు.

## రోల్ మోడల్ గా తెలంగాణా రాష్ట్రం



వార్తా 5 లో

## సీనియర్ మహిళా కార్యకర్తలకి తప్పకుండా చోటు కల్పిస్తాం

### టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్





**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**గాంధీ భవన్లో తెలంగాణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు అధ్యక్షతన టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తో మహిళ కాంగ్రెస్ కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా

కమిటీల్లో చోటు కల్పించాలని టీపిసిసి చీఫ్ కి విజ్ఞప్తి చేసినా మహిళ కార్యకర్తలు తెలంగాణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు ప్రభుత్వ కమీటీలలో మరియు పార్టీ కమీటీలలో తెలంగాణా మహిళ కాంగ్రెస్ మహిళ కార్యకర్తలకు తగిన స్థానం కల్పించాలని టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను కోరినది. మహేష్ కుమార్ గౌడ్ సానుకూలంగా స్పందిచడం జరిగినది.ఈ సందర్భంగా మాట్లాడుతూ

సీనియర్ మహిళా కార్యకర్తలకి తప్పకుండా ప్రభుత్వంలో పార్టీలో చోటు కల్పిస్తాం

మహిళ కార్యకర్తల పదవుల పై సీఎం రేవంత్ రెడ్డి తో చర్చించి తగిన అవకాశాలు కల్పిస్తాం

కష్ట పడే వాళ్ళకి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుంది

క్రమ శిక్షణ చర్యలు తప్పితే ఎంతటి వారైనా సరే వేటు తప్పదు

రాజకీయాల్లో ఓపిక కచ్చితత్వం ఉండాలి

పిపిసీ కమిటీలో అన్ని కులాల వారికి సముచిత స్థానం లభించింది

# ప్రజాబలం

03 జూన్ 2025 మంగళవారం


## పార్లమెంటరీ డిప్లమసీ ప్రాముఖ్యత

పహల్గాం నేపథ్యంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిందని.. ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు బృందాలు పలు దేశాలు పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేప థ్యంలో పార్లమెంటరీ దౌత్యం ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడం ముదావహం. రెండు దేశాల మధ్య వుండే చుట్టరికాన్ని దౌత్య సంబంధం అంటారు. ఇది రెండు ప్రభుత్వాల మధ్య నడిచే వ్యవహారం. ఈ వ్యవహారాన్ని నడపటానికి రాయబారులు, దౌత్య కార్యాలయాలు ఉంటాయి. ఇది ఒక ఎత్తైతే, రెండు దేశాల ప్రజల మధ్య సంబం ధాలను బలోపేతం చెయ్యటానికి అనధికార మార్గా లు చాలా ఉంటాయి. ఈ అనధికార మార్గాలు ప్రభుత్వ విధానానికి అనుగుణంగానే వుంటాయి. కానీ వీటి పరిధి విశాలంగా ఉంటుంది. ఈ మార్గాల్లో పార్లమెంటరీ దౌత్యం ముఖ్యమైనది. ఒక దేశ పార్లమెంటు నెరిపే దౌత్యంతో మరో దేశం సులభంగా కనెక్ట్ అవుతుంది. ఇది ఇరు ప్రజలకు మధ్య వ్యవహారం. అందుకే పార్లమెంటరీ దౌత్యాన్ని ట్రాక్ 2 డిప్లమసి అంటారు. పార్లమెంటు సభ్యులకుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. దౌత్యవేత్తలు ఒక చట్రంలో పని చేస్తారు.పార్లమెంటరీ బృందాలు ఒప్పందాలు చెయ్య వు. ఒడంబడికలు కుదుర్చుకోవు. అవి చేసేదల్లా ప్రజల మధ్య సుహృద్భావ వాతావరణం కలగ చెయ్యటమే. దౌత్యవేత్తలు ఒక మాట అన్నారంటే అది ప్రభుత్వ విధానం అవుతుంది. పార్లమెంటు సభ్యులు చెప్పేది ప్రజల మనోభావన. దానిలో ఒక భావోద్వేగం వుంటుంది. దాన్ని ప్రభుత్వ విధాన ప్రకటనగా చూడరు.

పైగా వారి భాష దౌత్య భాషకు భిన్నంగా వుం టుంది. అందుకే పార్లమెంటు సభ్యుల మాటలు వినే వారు బాగా కనెక్ట్ అవుతారు. పార్లమెంటరీ దౌత్యం లో మరో ముఖ్యమైన విషయం, స్వదేశంలో ప్రభుత్వానికి విపక్షాలకు అభిప్రాయ బేధాలున్నా, విదేశీ గడ్డ మీద అందరూ ఒకే మాట మీద నిలబడతారు. ఇది మన సంప్రదాయం. అందుకే పార్లమెంటు బృం దాలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పనిచేసినా, వారి మాట పార్టీ విధానంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఉంటుంది. ఇది మన పార్లమెంటరీ సంప్రదాయపు ఔన్నత్యం. విదేశాలతో సంబంధాలు పూర్తిగా ప్రభుత్వ పరిధిలోని అంశం. ఆ విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకునే పార్లమెంటు సభ్యులు వారి దౌత్యాన్ని నెరుపుతారు.పార్లమెంటరీ దౌత్యానికి ఫ్లెక్సిబిలిటీ ఉంటుంది. ఎందుకంటే దౌత్య అధికారు లకు లేని స్వేచ్ఛ వీరికి ఉంటుంది. అందుకనే కొన్ని సందర్భాల్లో ఒక ప్రభుత్వం మరో ప్రభుత్వానికి చెప్పటానికి వెనకాడే విషయాలను పార్లమెంటరీ దౌత్యం ద్వారా సాకారం అవుతుంది. పార్ల మెంటు బృందం ఒక దేశ పర్యటనకు బయల్దేరే ముందు ఆ బృందంలో సభ్యులు ఎవరు అనేది ఆయా పార్టీల నేతలు నిర్ణయిస్తారు. ప్రస్తుత సంద ర్భంలో ఆ సంప్రదాయాన్ని ప్రభుత్వం పాటించ లేదు. ఇటువంటి సమయంలో రాజకీయ కోణం లేకపోతే బాగుండేది. దేశ ప్రయోజనం ముఖ్యమైన ప్పుడు అన్ని పార్టీలను కలుపుకొని పోవాలి కదా. అలా చేయకపోవటం అనుచితం. దానిమీద వివాదం చెయ్యటానికి ఇది సరైన సమయం కాదు. పార్లమెంటరీ బృందం పర్యటనకు ఒక దేశం వెళ్లే ముందు చాలా కసరత్తు ఉంటుంది. అక్కడ చర్చల్లో ఏ అంశాలు ప్రస్తావనకు వస్తాయి? దానికి మన వారి స్పందన ఎలా వుండాలి? అవతలి వారితో మనం ఏ అంశాలను, ఏ మేరకు కదపాలి? అన్న విషయాల మీద విదేశాంగ శాఖ అధికారులు పార్లమెంటు సభ్యుల బృందానికి బ్రీఫింగ్ ఇస్తారు. సదరు బృందం పర్యటించే దేశానికి మనకు మధ్య వున్న సంబంధాల బలం, బలహీనత లాంటి అంశా లను అధికారులు వివరిస్తారు. ఆ అవగాహనతో పార్లమెంటు సభ్యులు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తారు.

ప్రభుత్వ అధినేతలుగానీ, మంత్రులుగానీ, దౌత్య అధికారులుగానీ వ్యవహరించటానికి కొన్ని ప్రోటోకాల్స్ వుంటాయి. పార్లమెంటు సభ్యులు ఈ ప్రోటోకాల్ చట్రంలో వుండరు. వీరికుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. పార్లమెంటు సభ్యులకు అనేక వర్గాలతో మాట్లాడుకునే స్వేచ్ఛ ఉంటుంది. ఆ వర్గాల వారు పార్లమెంటు సభ్యులతో పాటుగా, ఆ దేశ మేధావులు, కవులు, కళాకారులు, విద్యా వేత్తలు, మీడియా సంస్థలు, అక్కడ స్థిరపడిన మన దేశపు సంతతి వారు.. వీరందరితో కలివిడిగా మాట్లాడే అవకాశం పార్లమెంటు బృందాలకు ఉంటుంది. అందుకే 'ఆపరేషన్ సిందూర్'ను ప్రపం చానికి చెప్పటానికి, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కూడగట్టటానికి భారత ప్రభుత్వం పార్లమెంటరీ బందాలను పలు దేశాలకు పంపిస్తోంది.

ఈ మధ్యకాలంలో దేశాల ప్రజల మధ్య ద్వైపాక్షిక సత్సంబంధాలు బలోపేతం అవ్వటానికి పార్లమెంటు దౌత్యం ఒక ముఖ్యమైన ఛానల్‌గా ప్రాచుర్యంలోకి వచ్చింది. పార్లమెంటు బృందాలు మరో దేశంలో పార్లమెంటు సభ్యులకు మన దేశం పట్ల సుహృద్భావ వాతావరణం కలిగిస్తాయి. అలాగే ఇతర దేశాల పార్లమెంటు బృందాలు కూడా మన దేశంలో పర్యటించినప్పుడు వారి దేశపు విధానాలకు అవగాహనా కల్పిస్తుంటాయి. ఇది పార్లమెంటరీ వ్యవస్థలో నిరంతరం జరిగే ప్రక్రియ. పార్లమెంటరీ దౌత్యాన్ని బలోపేతం చెయ్యటానికి మన దేశంలో పార్లమెంటరీ మైత్రీ సంఘాలు వున్నాయి. అవి రష్యా, చైనా, జపాన్, దక్షిణ కొరియా, మంగోలియా, వియత్నాం, శ్రీలంక, యూరోపియన్ యూనియన్, లాటిన్ అమెరికా లాంటి ప్రాంతాలతో అనుసంధా నమై మైత్రీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. మరోవైపు బహు పాక్షిక పార్లమెంటు సంబం ధాలు నెరపటానికి కొన్ని అంతర్జాతీయ వేదికలు న్నాయి. అందులో ముఖ్యమైనవి కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ), మరొకటి ఇంటర్ పార్ల మెంటరీ యూనియన్ (ఐపీ యూ). ఈ వేదికలు నిర్వహించే సమావేశాలు ఒక ఎజెండా ప్రకా రం నడుస్తాయి. ఉదాహరణకు పర్యావరణ సమతుల్యం, ఆహార భద్రత, బాలల హక్కుల పరిరక్షణ, లాంటి అంశాలు. ద్వైపాక్షిక సంప్రదింపులు ఒక ఎజెండా చట్రంలో ఇరుక్కొని వుండవు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేపట్టవలసి వచ్చిందీ ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు సభ్య లు సరైన ప్రతినిధులు. ఉగ్రవాద ఘాతుకాలకు మనం బలి అవుతున్నాం కాబట్టి మన పోరాటం మనం చెయ్యాలి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలను ఒప్పించాలి. మన పార్లమెంటు బృందాలు ఉగ్రవాదం మీద మన దేశం వైఖరిని వివరిస్తారు. ఈ వివరణ కేవలం విదేశీ పార్లమెంటు లకే కాక అక్కడ ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసే పలుకుబడిగల వర్గాల వారికి కూడా వివరిస్తాయి. ఉగ్రవాదం జరిపే నరమేధానికి మన దేశం ఏ విధంగా నష్టపోయింది, ఏ విధంగా ఇప్పటివరకు సహనం వహించిందీ వివరిస్తారు. ఇవి ఇరు దేశాల ప్రజల మధ్య జరిగే సంప్రదింపులు. అవతలి వారు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వటం, సందేహా లను నివృత్తి చెయ్యటం, అమాయక ప్రజలు ఉగ్ర వాదానికి ఏవిధంగా బలి అవుతున్నారో వివరిం చటం ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఉగ్రవా దానికి వ్యతిరేకంగా మనం చేసే పోరాటానికి ప్రపం చ మద్దతు కూడగట్టటానికి గట్టి ప్రయత్నం. 'ఆపరే షన్ సిందూర్' అనే సైనిక చర్య ద్వారా పాకిస్తాన్‌లో వున్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాము. కానీ ఉగ్రవాదం ధ్వంసం కాలేదు. అది ధ్వంసం కావా లంటే ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. అందు కోసం పాకిస్తాన్ మీద ఒత్తిడి తేవాలి. ఉగ్రవాదం ముప్పు ఎప్పుడు, ఎక్కడ కాలు మోపుతుందన్న విష యంలో ప్రపంచమంతా అప్రమత్తంగా ఉండవల సిన ఆవశ్యకతను, బాధను అనుభవించిన జాతిగా మనం వివరించాలి.'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో పాకిస్తాన్ అదేపనిగా అణ్వస్త్రాల ప్రస్తావన తేవటం ఒక విఫల మైన రాజ్యం చేసే బాధ్యతారాహిత్య ప్రేలాపనగా ప్రపంచానికి మనం చూపెట్టాలి. ఉగ్రవాదాన్ని ప్రపంచం ఒకింత ఉదాసీనతతో చూసినా, అణ్వ స్త్రాల విషయం అలా కాదు. 1945లో హిరోషిమా, నాగసాకి నగరాల మీద అణుబాంబులు వేసినప్పటి నుంచి నేటి వరకు అణ్వస్త్రాలను యుద్ధంలో ప్రయోగించాలన్న ఆలోచన ఎవరికీ రాలేదు, ఒక్క పాకిస్తాన్‌కి తప్ప.

# ఇంటి లోపల ఈటెల రాజేందర్ రెడ్డి గేట్ బయటకు రాగానే obc నాయకుడు

## ఎంపీ చామల కిరణ్ కుమార్



Brs ను వదిలి పెట్టిన అంటున్న ఆయన 24గంటలు brs గురించి మాట్లాడుతుండు ఈటెల రాజేందర్ బీజేపీ లో ఉన్న విషయం బీజేపీ నాయకులే గుర్తించట్లేదు

తెలంగాణ లో కన్ఫ్యూజ్ పొలిటీషన్ ఈటెల రాజేందర్

లెఫ్ట్ వింగ్ లో ఉన్న ఈటెల రాజేందర్ పార్టీ అధ్యక్ష పదవికోసం రైట్ వింగ్ లోకి పోయిండు

ఏ పదవి రావట్లేదని మా నాయకులపై ఫ్రస్టేషన్ తో ఈటెల రాజేందర్ మాట్లాడొద్దు

మహేష్ కుమార్ గౌడ్ గురించి మాట్లాడాడు

మహేష్ కుమార్ గౌడ్ nsui నుండి పీసీసీ అధ్యక్షుడు అయిండు

రేవంత్ రెడ్డి ఆవిర్భావ సభలో మాట్లాడిన హెూదా %ఎతీం% ఇచ్చింది అని హరీష్ రావు అంటుండు

తెలంగాణ ను ఇచ్చింది కాంగ్రెస్

సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చింది కాబట్టే ఇవాళ ఆవిర్భావ సభలు జరుగుతున్నవి

రేవంత్ రెడ్డి సన్నిహిత ఎంపీ,కార్పొరేషన్ చైర్మన్ లు నన్ను ఇబ్బంది పెట్టారని ఇంగ్లాండ్ మిస్ మ్యాగీ అంటుంది అని హరీష్ రావు అంటుండు

మీ దగ్గర వీడియో ఫుటేజ్ ఉంటే బయట పెట్టండి

ప్రభుత్వాన్ని బదనం చేయడానికి మిస్ ఇంగ్లాండ్ మ్యాగీతో అలా మాట్లాడించారేమో బీఆర్ ఎస్ వాళ్ళు

నిన్న కౌంటర్ గా కేసులు కూడా పెట్టారు

దేశంలోనే కేసీఆర్ త్యాగాలు నేత అంటుండు హరీష్ రావు

దళితుణ్ణి ముఖ్యమంత్రి చేస్తా అని పదేండ్లు అనుభవించిండ్రు

అధికారుల లిస్ట్ రెడ్ బుక్ లో నమోదు చేస్తా అంటుండు...హరీష్ రావు అంటుండు

అధికారాన్ని ఎట్లా దుర్వినియోగం చేయాలనే విషయంలో హరీష్ రావు రోల్ మోడల్

సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టినందుకే కమాండ్ కంట్రోల్ రూమ్ లో సమీక్ష చేస్తుండు అంటుండు

రేవంత్ రెడ్డి ఎక్కడనైనా ఉండి సమీక్ష చేస్తడు,ములుగు అడవుల్లోనైన సమీక్ష చేస్తడు

మీరు ప్రగతి భవన్ అని ప్రగతి లేని బిల్డింగ్ కడితే మేము అధికారంలోకి రాగానే గడీలు పగలగొట్టాం

మహాత్ముడి పేరు పదే పదే కేటీఆర్ వాడుతుండు

కేసీఆర్ మూడేండ్ల కే ముఖ్యమంత్రి అయితడని కేటిఆర్ అంటుండు

కేసీఆర్ స్వర్గానికి ముఖ్యమంత్రి అయితడా? నరకానికి ముఖ్యమంత్రి అయితడా?

మళ్ళీ బిడ్డ తెలంగాణ అధికారంలోకి వస్తది అంటుండు

పదేండ్లలో బిడ్డ తెలంగాణ గజగజ వణికి పోతుంది

అమెరికాలో నల్ల ధనాన్ని ఖర్చు పెడితే మీ నాయన అధికారంలోకి రాడు

# కవిత బీజేపీ వదిలిన బాణం: మధుయాష్కి గౌడ్



ఎమ్మెల్సీ కవితపై తెలంగాణ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ గాంధీ భవన్ లో చిట్ చాట్ లో మధుయాష్కి గౌడ్ వ్యాఖ్యలు చేశారు. కవిత లేడీ మాఫియా డాన్ అని , కవిత బీజేపీ వదిలిన బాణం అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కవిత చేయని దందా , స్కాం లేదని విమర్శించారు.

బతుకమ్మ పేరుతో కవిత బతుకనేర్చిందని... కేసుల నుండి బయట పడాలంటే కవితకి బీజేపీ సహకారం అవసరం ఉందన్నారు. తాగుడు వల్ల ఆడబిడ్డల పుస్తేలతాడులు తెగుతున్నాయని అన్నారు. కవిత అనేక స్కాములు చేసిందని.. జీఎస్టీ, దొంగ నోట్ల స్కాముల్లో కవిత భాగస్వామి ఉందన్నారు. జాగృతి సంస్థ అవినీతి సంస్థ అని ఆ సంస్థ పై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. రాజీవ్ ప్రతాప్ కేంద్రమంత్రిగా స్కిల్ డెవలప్ చేస్తామని 800 కోట్లు దోచుకున్నారని విమర్శించారు. జాగృతి కోసం ఫీనిక్స్ లాంటి సంస్థల నుండి డబ్బులు వసూలు చేశారని తెలిపారు. కేసీఆర్ కవితకి పిత, తెలంగాణకి పిశాచి అని ఎద్దేవా చేశారు. జై తెలంగాణ అని పిడికిలి బిగించి దోచుకున్నది కేసీఆర్ ఫ్యామిలీ కదా అని ప్రశ్నించారు. కవిత ఏ వ్యాపారం చేసిందని కోట్ల రూపాయలు సంపాదించిందన్నారు.

అవినీతి సొమ్మును జాగ్రత్తగా కాపాడుకోవడానికే కవిత జాగృతిని బలోపేతం చేస్తోందని మధుయాష్కీ గౌడ్ విమర్శించారు. నరేంద్ర మోదీ, అమిత్ షా ఆదేశాల మేరకే కవిత పనిచేస్తోందన్నారు. బీఆర్ఎస్ వీక్ అయితే బీజేపీ లబ్ధి పొందుతుందని... తెలంగాణ రాక ముందు వసూళ్ల కోసం వాడుకున్న సంస్థ జాగృతి అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చాక రైతులకు సహాయం చేస్తామని అన్నారని... కవిత ఇప్పటిదాకా బీసీ, ఎస్సీలకు నయాపైసా సహాయం చేయలేదని... స్వార్ధ రాజకీయాల కోసమే బిసి నినాదం ఎత్తుకుందన్నారు. బీసీల కోసం మాట్లాడుతున్న కవిత జాగృతిని బీసీల చేతిలో పెట్టలేదని ప్రశ్నించారు.

కేసీఆర్ జీవిత లక్ష్యం తెలంగాణ సాధన కాదని... తెలంగాణకి ముఖ్యమంత్రి కావడమే అని అన్నారు. తనని ముఖ్యమంత్రిని చేస్తే పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని సోనియాకి చెప్పాడని గుర్తు చేశారు. చెట్ల సంతోష్ ఇప్పుడు చెట్లను ఎందుకు నాటడం లేదని ప్రశ్నించారు. అమెరికా, దుబాయ్ లలో కేటీఆర్, కవితలకి పెట్టుబడులు ఉన్నాయన్నారు. ఇన్వెస్ట్మెంట్ చూసుకోవడానికే కేటీఆర్ విదేశాలకు వెళ్తున్నారని తెలిపారు. సోనియా గాంధీ గారు తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్, కేటీఆర్ మొహంజాహీ మార్కెట్లో గులాబీ పూలు అమ్ముకునే వాళ్ళని అన్నారు. తెలంగాణ రాకపోతే కవిత ఏపీలో బ్యూటీ పార్లర్ పెట్టుకునేదని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు కేసీఆర్ జెండా కూడా ఎగరేయలేదని విమర్శించారు.

లిక్కర్ స్కాంలో కేసీఆర్ కూడా భాగస్వామి అని... లిక్కర్ స్కాం చర్చలు జరిగింది ప్రగతి భవన్ లోనే అని మధుయాష్కీ గౌడ్ ఆరోపించారు.

# సీఎం రేవంత్ పై దుబ్బాక ఎమ్మెల్యే చేసిన కామెంట్స్ కి కౌంటర్ కి ఇచ్చిన జగ్గారెడ్డి



సీఎం రేవంత్ రెడ్డి పై మాట్లాడే పర్సనాలిటీ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ ది కాదు..

కొత్త ప్రభాకర్ రెడ్డి ఎంపీగా ఉన్న, ఎమ్మెల్యే గా ఉన్న కేసీఆర్ వద్ద నీది అంటెడర్ పోస్టే.

బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్ర ఖజానా మొత్తం ఖాళీ చేస్తే అప్పుడు లేవని ప్రభాకర్ గొంతు ఇప్పుడు ఎందుకు లేస్తుంది..

పది సంవత్సరాలు మెదక్ ఎంపీగా ఉన్న నువ్వు ఎన్ని నిధులు తెచ్చావు..ఏం అభివృద్ధి చేశావు చెప్పుమీ ప్రభుత్వ హయాంలో కెసిఆర్ నీ, నీతో పాటు..అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు ఎవరైనా ఎప్పుడైనా స్వేచ్ఛగా కలిసారా..?

కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యేలు, మంత్రులతో పాటు, ఓడిన వారు కూడా స్వేచ్ఛగా కలిసే అవకాశం ఉంటుంది

కెసిఆర్ కూర్చోమంటే కూర్చోవాలి నిల్చమంటే నిల్చోవాలి..ఇదే కదా కెసిఆర్ వద్ద నీ పొజిషన్..

అలాంటి నువ్వు కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ గవర్నమెంట్ కి సలహాలు ఇస్తావా...

నీ పార్టీలోనే చాలా లుకలుకలు ఉన్నాయి..నీవు ఏమైనా సలహాలు ఇవ్వదల్చుకుంటే ముందు కెసిఆర్ కి ఇవ్వు

నీ పార్టీలోనే అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయి.నీ పార్టీ పరిస్థి పరిస్థితి బాగాలేదు, మా పార్టీ గురించి నువ్వే మాట్లాడుతున్నావ్

## శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖ సినీ నటుడు సోనూ సూద్

తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రముఖ సినీ నటుడు సోను సూద్ దర్శించుకున్నారు. విఐపి విరామం సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదశీర్వచనం అందించగా?.. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మీడియాతో సోను మాట్లాడతూ? సిని పరిశ్రమలో అడుగుపెట్టి 25 ఏళ్లు పూర్తి చేసుకొని 26 ఏటా అడుగు పెట్టానని తెలిపారు. కళ్ళలగన్ లో నటించినట్లు తెలియజేశారు. కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. నూతన ప్రాజెక్ట్ నంబీ షూటింగ్ దశలో ఉందని?. ఈ సినిమాలో నటిస్తూ? దర్శకత్వం వహిస్తున్నట్లు తెలియజేశారు.

# జరిగిన తప్పుల్ని సరిదిద్దుతాం

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే 150 బస్సులను వారికి అందజేసి రాష్ట్ర ఆర్థిక నిర్మాణంలో మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.500లకే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు అందిస్తున్నామని తెలిపారు.

రాష్ట్రంలో స్వయం సహాయక సంఘాల మహిళా సభ్యులకు క్యూ ఆర్ కోడ్ తో కూడిన ప్రత్యేక కార్డులు అందజేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి చెప్పారు. వారికి ప్రతీ సంవత్సరం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ వివరాలతో పాటు పూర్తి వివరాలను ఆ కార్డులో పొందుపరుస్తాం. రాష్ట్రంలో మహిళలు మహాలక్ష్మిలా మారి సగర్వంగా నిలబడాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రానికి రైతే వెన్నెముక. అందుకే రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోంది. ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేశాం. కేవలం ఎనిమిది నెలల్లో 25లక్షల, 35వేల,964 మంది రైతులకు రూ.20,617 కోట్లు రుణమాఫీ చేసి అన్నదాతల రుణం తీర్చుకున్నాం. రూ.15,333 కోట్లతో రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. రైతు భరోసా పథకం కింద రైతులకు పెట్టుబడి సాయాన్ని ఎకరాకు రూ.12వేలకు పెంచాం. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంతో భూమి లేని వ్యవసాయ కూలీల కుటుంబానికి ఏడాదికి రూ.12వేలు అందిస్తున్నామని వివరించారు.

వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామని సీఎం తెలిపారు. దీనివల్ల రైతులకు అదనపు ఆదాయం లభించడమే కాకుండా రాష్ట్రంలో సన్న ధాన్యం దిగుబడి భారీగా పెరిగింది. దీంతో 275 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్ గా నిలిచింది. పెరిగిన ధాన్యం ఉత్పత్తికి తగినట్టుగా రాష్ట్రవ్యాప్తంగా 8వేలకు పైగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులు దళారుల బారిన పడకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. భూ వివాదాలు లేని తెలంగాణ లక్ష్యంగా భూ భారతి-2025 చట్టాన్ని తీసుకువచ్చాం. భూ హక్కుల రికార్డులు పక్కాగా నిర్వహించి, భూ యజమానులకు భరోసా కల్పిస్తున్నాం. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని తెలిపారు.

యువతే మన భవిష్యత్తు... అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన16నెలల్లోనే 60వేలకు పైగా ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసి, నియామక పత్రాలను అందించామని రేవంత్ చెప్పారు. డీఎస్సీ ప్రకటించి 10వేల మందికి పైగా ఉపాధ్యాయులను నియమించాం. అంతర్జాతీయ పెట్టుబడులు రావడంతో ప్రైవేట్ రంగంలో లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాం. వైద్యరంగంలో, పోలీస్, నీటిపారుదల, సింగరేణి కాలరీస్, ఇలా వివిధ రంగాలలో ఖాళీలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు భరోసా కల్పిస్తున్నామని అన్నారు. సివిల్స్ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం.వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్శిటీని ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు.

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాల్లో ప్రక్షాళనకు విప్లవాత్మక చర్యలు తీసుకున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని మేం విశ్వసించాం. ప్రైవేటు విద్యాసంస్థలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలల్లో విద్య ప్రమాణాలు పెంచేందుకు విద్యా కమిషన్ ను నియమించాం. మెరుగైన విద్య వ్యవస్థ ఏర్పాటుకు సమగ్ర విధానాన్ని రూపొందించాలని కమిషన్ ను ఆదేశించాం. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రీ స్కూల్ విధానం తీసుకువచ్చే ఆలోచన చేస్తున్నాం. ప్రభుత్వ గురుకులాలు, హాస్టల్స్ లో మెస్ చార్జీల సమస్యను పరిష్కరించాం. గతంలో ఎప్పుడూ లేని విధంగా డైట్ చార్జీలను 40శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులంతా ఒకే ప్రాంగణంలో చదువుకునేలా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం. తొలి దశలో రూ.11,600 కోట్లతో 58 యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఉస్మానియా ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నాం. ఇందుకోసం 30 ఎకరాల్లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి భవనాలను నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నాం. రిజర్వేషన్లు పెంచి బలహీన వర్గాల వారికి అండగా నిలవాలన్నదే ప్రజా ప్రభుత్వ విధానం. బీసీలకు స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాలలో 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు తీసుకున్నాం. కులగణన ద్వారా దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపాం. శాస్త్రీయంగా కులగణన నిర్వహించింది. బీసీల లెక్క 50.36 శాతంగా తేల్చాం. దానికి అనుగుణంగా బీసీల రిజర్వేషన్లను 42 శాతానికి పెంచే నిర్ణయం తీసుకున్నాం. శాసనసభ,శాసన మండలిలో బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించుకున్నాం. తెలంగాణ బాటలోనే కేంద్ర ప్రభుత్వం జనగణలోకులగణన చేపట్టేందుకు సిద్ధమైంది.

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఉపకులాలవర్గీకరణపై మా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. ఎస్సీ ఉప కులాను మూడు గ్రూపులుగా విభజించి చట్టబద్ధత కల్పించాం.ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి 4 ను తెలంగాణ సోషల్ జస్టిస్ డే గా జరపాలని నిర్ణయించాం. సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలు చేసి పేదలకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది. ఇండ్లు లేని నిరుపేదల కోసం ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నాం. ఈ పథకం ద్వారా నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేస్తున్నాం. రూ.22,500 కోట్లతో 4లక్షల 50వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. నిజమైన లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేస్తున్నాం. ఎంపిక చేసిన కొంతమందికి తొలి దశలో లక్ష రూపాయలు చెల్లించాం. మే 20 నాటికి 5,364 ఇందిరమ్మ లబ్దిదారులకు 53కోట్ల 64లక్షల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమచేసాం.పేదల ఆకలి తీర్చడమే కాదు, వారు ఆత్మగౌరవంతో జీవించేలా సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించాం. సంక్షేమ పథకాల చరిత్రలో సన్న బియ్యం ఒక ట్రెండ్ సెట్టర్. తెలంగాణలో మూడు కోట్ల మంది సన్న బియ్యం పథకం ద్వారా లబ్ది పొందుతున్నారు. ఇది విప్లవాత్మక మార్పు. ఖమ్మం జిల్లా సారపాకలో స్వయంగా నేను సన్నబియ్యం లబ్దిదారుల ఇంట్లో భోజనం చేశాను. ఆ రోజు వారి కళ్లలో చూసిన ఆనందం నా గుండెల్లో ఎప్పటికీ నిలిపోతుంది.పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణను తీర్చి దిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది.దావోస్, సింగపూర్,జపాన్ లాంటి దేశాల్లో పర్యటించిఇప్పటి వరకు3లక్షల కోట్లకుపైగా పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. ఐటీ దిగ్గజాలైన గూగుల్, మైక్రోసాఫ్ట్, హెచ్.సీ.ఎల్, కాగ్నిజెంట్ వంటి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్ లో తమ సంస్థలను విస్తరిస్తున్నాయి. తెలంగాణ రైజింగ్ లో ఇదొక తొలి మెట్టు. ప్రపంచ దేశాల నగరాలకు ధీటుగా హైదరాబాద్ ను తీర్చదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మూసీ నదికి పూర్వ వైభవం తెచ్చేందుకు మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును చేపడుతున్నాం. బాపూఘాట్ ను అంతర్జాతీయ స్థాయిలో గాంధీ సరోవర్ గా తీర్చిదిద్దాలని నిర్ణయించాం.

అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్యూచర్ సిటీని నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. 30వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఏఐ సిటీ, స్పోర్ట్స్ సిటీ, ఫార్మా సిటీలతో పాటు లైఫ్ సైన్సెస్, హెల్త్ సిటీలను ఏర్పాటు చేస్తాం. ఇందుకోసం ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేశాం. రాష్ట్రంలో మౌలిక సదుపాయాలలో భాగంగా విమానాశ్రయాల సంఖ్యను పెంచుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణకు అన్ని అనుమతులు సాధించాం. హైదరాబాద్ నగర అభివృద్ధి లక్ష్యంగా దాదాపు 18వేల కోట్ల రూపాయలతో రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాం. రీజనల్ రింగ్ రోడ్ నుంచి ఔటర్ రింగ్ రోడ్డు వరకు రేడియల్ రోడ్లు నిర్మించబోతున్నాం. రీజనల్ రైల్ తో పాటు మెట్రో రైల్ విస్తరణ చేపడుతున్నాం. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రూ.24వేల కోట్లతో మెట్రో రైలు రెండో దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నామని ముఖ్యమంత్రి వివరించారు.

శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖను మరింత పటిష్టపరిచాం. డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపేందుకు చర్యలు తీసుకున్నాం. ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025 ప్రకారం దేశంలోనే తెలంగాణ పోలీస్ నెంబర్ వన్ గా నిలిచింది. హైదరాబాద్ నార్కోటిక్ ఎన్ ఫోర్స్ మెంట్ విభాగానికి దుబాయ్ లో అంతర్జాతీయ అవార్డు లభించింది. ఇది మనకు ఎంతో గర్వకారణం. దేశ రక్షణ, సమగ్రత విషయంలో రాజకీయాలకు అతీతంగా మద్దతుగా నిలుస్తున్నాం. పహల్గామ్ దాడుల ఘటనలో మన సైన్యానికి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతు ప్రకటించడమే ఇందుకు నిదర్శనం.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో'భారత్ సమ్మిట్' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాం. ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్ ను అంతర్జాతీయ వేదికగా మార్చాం. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి దాదాపు 450 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్ లో పాల్గొన్నారు. మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గారు అందించిన అలీన విధాన స్ఫూర్తితో ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై సమ్మిట్ లో చర్చించాం. భారత్ సమ్మిట్ వేదికగా తెలంగాణ రైజింగ్ ను ప్రపంచం దృష్టికి తీసుకెళ్లాం.

ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రపంచ సుందరి పోటీలకు ఆతిథ్యం కల్పించాం. తెలంగాణ జరూర్ ఆనా అంటూ వందకు పైగా దేశాల నుంచి 72వ మిస్ వరల్డ్ పోటీలలో పాల్గొనేందుకు హైదరాబాద్ వచ్చారు. వారంతా తెలంగాణ చారిత్రక కట్టడాలను, టూరిస్ట్ ప్రదేశాలను సందర్శించి తెలంగాణ చారిత్రక వైభవాన్ని ప్రపంచ నలుదిశలా చాటారు. 2047 నాటికి భారత దేశం వందేళ్ల స్వాతంత్ర్య వేడుకలకు సిద్ధమవుతుంది. దేశాన్ని 30 ట్రిలియన్ ఎకానమీ తీర్చిదిద్దడంలో తెలంగాణను అగ్రభాగాన నిలిపేందుకు ప్రయత్నం చేస్తున్నాం. అందుకే తెలంగాణ రైజింగ్-2047 భవిష్యత్ ప్రణాళికను సిద్ధం చేసుకుంటున్నాం. వచ్చే పదేళ్లలో తెలంగాణను 1 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిద్దాలని నిర్ణయించాం. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా మార్చే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాం. తెలంగాణ రైజింగ్ మనల్ని నడిపించే మంత్రం. 2047నాటికి దేశంలోనే కాదు, ప్రపంచంలోనే తెలంగాణను నెంబర్ వన్ గా నిలిపే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. పారదర్శక పరిపాలనతో తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజా ప్రభుత్వానికి మీరంతా అండగా ఉంటారని ఆశిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ వ్యాఖ్యానించారు.

# ప్రత్యేకతల సమాహారం దుగ్గిరాల జీవనయానం

తమ తాత తండ్రుల నాటినుండి నివాసముంటున్న తమ ఆవాస స్థానాలను వదిలి, కేవలం ఒక వ్యక్తి చెప్పిన మాటలను తూ.చా తప్పకుండా పాటించి ఒక నిరసన తెలియ జేయడం కోసం లక్ష్య సాధన ధ్యేయంగా గ్రామాలనే వదిలి వెళ్ళిన ఉదంతం చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. భారత స్వాతంత్ర్యోద్యమ సమయంలో ఒక అరుదైన స్ఫూర్తిదాయకమైన సంఘటన తెలుగు నేలపై జరిగింది. ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు కాదు వందలు కాదు, రెండు గ్రామాలకు చెందిన పదిహేడు వేల మంది ఆ సంఘటనలో స్వగ్రామాలు వదిలి సరి హద్దులు దాటి బయట సంవత్సర కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ లక్ష్యం కోసం జీవితాలు గడపాలంటే అది సామాన్యమైన విషయం కాదు. అలా వేలాది మంది అభిమానాన్ని చూరగొని వారిని సంఘటితంగా ఒక్కటిగా నిలిపిన ఘనత ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, తెలుగు వాడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దక్కుతుంది.1919 లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల రెండు గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా విలీనం చేసినపుడు, అధిక పన్నులు చెల్లించడానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమానికి గోపాల కృష్ణయ్య నాయకుడు. ఇది స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన గాంధీజీ సందర్శించి అభినందించిన చీరాల పేరాల సమరం సుప్రసిద్ధం, ముఖ్య ఘట్టం.స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య (జూన్ 2, 1889 - జూన్ 10, 1928) ఆయన గొప్ప నాయకుడు, సాహసికుడు, వక్త, కవి, గాయకుడు. ఆంధ్ర రత్న బిరుదు బిరుదాంకితుడు. కృష్ణా జిల్లా, పెనుగంచిప్రోలు గ్రామంలో 1889 జూన్ 2 న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జన్మించారు. ఆయన పుట్టిన మూడవ రోజునే తల్లి సీతమ్మ, మూడో ఏట తండ్రి కోదండ రామస్వామి మరణించారు. అప్పటినుండి పినతండ్రి, నాయనమ్మల సంరక్షణలో పెరిగారు. కూచిపూడిలోను, గుంటూరులోను ప్రాథమిక విద్య జరిగింది. హైస్కూలులో చదివే సమయంలోనే 'జాతీయ నాట్య మండలి' స్థాపించి సంగీత, నాటక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే చదువుపై అంత శ్రద్ధ చూపక పోవడం చేత మెట్రిక్యులేషనులో తప్పారు. తరువాత బాపట్ల లో చదివి ఉత్తీర్ణుడయ్యారు. నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు అనే ఒక మిత్రుని సాయంతో 1911లో స్కాట్లండు లోని ఎడింబరో విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. చదివారు. తరువాత ఆనంద కుమార స్వామితో కలసి కొంతకాలం పని చేశారు.1916లో తిరిగి భారతదేశం వచ్చిన దుగ్గిరాల, నాటి జాతీయ ఉద్యమానికి కేంద్రంగా వున్న బందరులోని జాతీయ కళాశాలలో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో నందికేశ్వరుడు రచించిన 'అభినయ దర్పణం' అనే గ్రంథాన్ని "ఏప్త్రవ వీఃఅతీతీశీతీ శీట +వర్‌బతీవ," అన్న పేరుతో సంస్కృతం నుండి ఆంగ్లంలోకి అనువదించారు. ఇది 1917లో 'కేంబ్రిడ్జ్ - హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెస్' వారిచే ప్రచురించ బడడం విశేషం. 1920లో మహానందిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షుడిగా ఒక అంగవస్త్రం, ఒక కండువా, మెడలో రుద్రాక్షమాలతో ప్రత్యక్షమయ్యారు. నాటి నుండి దాదాపుగా ఆయన జీవితం శ్రీరామచంద్రునికే అంకితమన్న రీతిలో సాగింది.1921 లో గుంటూరులో ఒక సభలో "ఆంధ్రరత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. 1921లో బెజవాడ కాంగ్రెస్ సమావేశాలను దుగ్గిరాల తయారు చేసిన వెయ్యిమంది ఎర్రని చొక్కా కుంకుమ బొట్టు ధరించిన ఆ రామదండు సేవా దళమే విజయవంతం చేశారు. రామదండు దుగ్గిరాలకు నమ్మిన బంట్లుగా మిగిలారు. ఆయనలోని ప్రతిభకు అలిండియా కాంగ్రెస్ కార్యదర్శి పదవి దక్కింది. ఆ పదవి దక్కించుకున్న అతి పిన్న వయస్కుడు, తొలి ఆంధ్రుడు ఆయనే. జాతీయ కాంగ్రెస్ ఆఫీసును విజయ వాడలో పెట్టించింది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యే. కుటిల రాజకీయ నేతల మధ్య ఇముడలేక, 1923 తర్వాత రాజకీయాలు తనకు వద్దని దూరంగా జరిగారు. తాను వ్యక్తిగా కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాల కృష్ణయ్య ఇతోధికంగా కృషి చేశారు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు - తోలు బొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్ట బొమ్మలు, కీలు గుర్రాలు, వాలకాలు, గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర, జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీర విద్యావంతులు తదితరాలు ఉన్నాయి. 'సాధన' అనే ఇంగ్లీషు పత్రిక, 'రామదండు అనే తెలుగు పత్రికలు నడిపారు. కాంగ్రెస్ వారి అవలక్షణాలను నాడే ఎత్తి చూపిన పత్రికలు అవి. అటువంటి పత్రికలను మూతపడే వరకు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు శ్రమించారు. వ్యక్తుల్లో ఇంత సంకుచిత భావం, ఈర్ష్యా ద్వేషాలు వుంటాయని దుగ్గిరాల భావించలేదు. అటువంటి నాయకుల మధ్య కలిసి పని చేయటం కన్నా రామభక్తుడిగా శేష జీవితం గడపటం మంచిదను కున్నారు.తన భార్య ఆభరణాలు, వెండికంచం అమ్మిన డబ్బులతో కోదండ రామాలయం, రామలింగే శ్వర ఆలయం నిర్మాణం చేపట్టాలని భావించి పునాదుల వరకు నిర్మించారు. తన యావదాస్తి ఆ దేవాలయాలకే చెందాలని బహిరంగ వీలునామా రాసి ఆంధ్ర పత్రికలో ప్రకటించారు.గుంటూరులో చిన్న ఇంట్లో మకాం మారగా అప్పటికే ఆయనకు క్షయవ్యాధి సోకింది. సొంత ఇంటిలో కన్ను మూయాలన్న కోరికతోనే గుంటూరులో ఊరికి చివరిలో చిన్న ఇల్లు నిర్మించే యత్నం చేశారు. కిటికీలు, తలుపులు కాకుండానే అంత్య కాలం అందులో గడపాలని గృహ ప్రవేశ తంతు ముగించారు. తనకు అన్నింటికీ ఆ రాముడే దిక్కు. అన్నీ రామలీలలే అని చెప్పుకున్నారు దుగ్గిరాల. 28 మే, 1928న గృహప్రవేశం చేసి చుట్టూ వున్న పేదలకు అన్నదానం చేశారు. తన జీవితం అయి పోయిందని ఆయనకు అర్థమై, జూన్ 10న వైద్యుడు చూసి పరవాలేదని చెప్పినా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నమ్మలేదు. ఆ రాత్రి తన మంచం పక్కన ఒక చాప పరచి వుంచమని కోరారు. రాత్రి పదిగంటల వేళ బాగా దగ్గుతూ, తనను మంచంమీద నుండి చాపమీదికి మార్చమన్నారు. అలా చాపమీద పరుండి తన ఇష్ట దైవమైన రాముని స్మరిస్తూ రాత్రి 10.45 సమయంలో ప్రాణం వదిలారు దుగ్గిరాల. ఆంధ్రరత్న బ్రతికింది కేవలం నాలుగు పదుల లోపే అయినా, విలువలతో కూడిన నిస్వార్థ సేవా నిరతికి ప్రతిరూపమైన దుగ్గిరాల జీవితం ఎందరికో ఆదర్శం. జూన్ 10, 1928 లో గోపాలకృష్ణయ్య మరణించారు.

# కేబినెట్ లో ఎర్త్...బెర్త్... పది రోజుల్లో విస్తరణ...

విజయవాడ, జూన్ 2,కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జూన్ 4 నాటికి కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది. గత ఏడాది జూన్ 4న ఫలితాలు వచ్చాయి. టిడిపి కూటమి సూపర్ విక్టరీ సాధించింది. అయితే అభివృద్ధి పనులపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించింది. ఈ నెలలోనే రెండు కీలక పథకాలకు శ్రీకారం చుట్టనుంది. అయితే రాజకీయంగా పట్టు పెంచుకునేందుకు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా పెద్ద ఎత్తున నామినేటెడ్ పదవులను ప్రకటించింది. అయితే ఇప్పుడు ఏడాది పాలన సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇంకా పెండింగ్లో ఉన్న నామినేటెడ్ పదవులతో పాటు మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి పదవి పై హామీ ఇచ్చారు. ఒకవేళ మంత్రివర్గ విస్తరణ జరిగితే నాగబాబు తో పాటు బిజెపి ఎమ్మెల్యే ఒకరికి క్యాబినెట్లో అవకాశం కల్పించే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది.రాజ్యసభ పదవుల భర్తీ సమయంలో నాగబాబుకు సర్దుబాటు చేయలేకపోయారు. ఆ సందర్భంలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రకటన చేశారు. మెగా బ్రదర్ నాగబాబును రాష్ట్ర క్యాబినెట్లోకి తీసుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. కానీ ఇంతవరకు ఆయనకు మంత్రి పదవి ప్రకటించలేదు. ఎప్పుడు అనేది ఇంతవరకు స్పష్టత రావడం లేదు. అయితే ఇప్పుడు ఏడాది పాలన పూర్తవుతున్న తరుణంలో కొందరు మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మారుతున్న లెక్కలతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సీఎం చంద్రబాబు సైతం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచిస్తున్నారు. అయితే కొందరి మంత్రుల పనితీరులో మార్పు రాకపోవడంతో వారిని మార్చేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది.ప్రస్తుతం రాష్ట్ర క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. 25 మంది మంత్రులకు గాను 24 మంది మాత్రమే ఉన్నారు. ఖాళీగా ఉన్న ఆ స్థానాన్ని నాగబాబుతో భర్తీ చేస్తారు.

అదే సమయంలో బిజెపికి మరో మంత్రి పదవి కేటాయించాలన్న డిమాండ్ వస్తోంది. ఇప్పటికే కేంద్రంలో తెలుగుదేశం పార్టీకి రెండు మంత్రి పదవులు కేటాయించారు. ఈ లెక్కన ఏపీలో కూడా బిజెపికి మరో మంత్రి పదవి ఇవ్వాలని కేంద్ర పెద్దలు కోరుతున్నట్లు సమాచారం. అయితే ఇప్పుడు బిజెపికి మంత్రి పదవి ఇవ్వాలంటే ఒక మంత్రి ఉద్వాసన ఖాయం. అయితే ఒకరినే మంత్రి పదవి నుంచి తొలగిస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పనితీరు బాగాలేని ఓ ముగ్గురు నుంచి ఐదుగురు మంత్రులను తొలగిస్తే.. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వొచ్చని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే అనవసరంగా తేనె తుట్టను కదుపుతారా? అన్నది ఒక అనుమానమే.పనితీరు బాగా లేకపోవడంతో.. మహానాడు విజయవంతంగా పూర్తయింది. టిడిపి శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఇటువంటి పరిస్థితుల్లో ఓ ముగ్గురు మంత్రులను తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. వారి పనితీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదని తెలుస్తోంది. ఇంతకుముందే సీఎం చంద్రబాబు పలుమార్లు వారిని హెచ్చరించినట్లు సమాచారం. ముఖ్యంగా గోదావరి జిల్లాకు చెందిన ఓ మంత్రి పనితీరు అస్సలు బాగోలేదని.. ఆయనపై వివాదాలు నడుస్తున్నాయని ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఓ మంత్రి సైతం పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారని తెలుస్తోంది. ఈ జాబితాలో రాయలసీమ జిల్లాకు చెందిన ఓ మంత్రి కూడా ఉన్నారని సమాచారం. అయితే టీడీపీలో చాలామంది ఆశావహులు ఉన్నారు. అనవసరంగా ఇప్పుడు మంత్రి పదవులను గెలికితే అసలుకే ఎసరు వస్తుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. అందుకే సీఎం చంద్రబాబు ఆచితూచి నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఆ మూడు శాఖలపైనే జనసేన దృష్టి

విజయవాడ, జూన్ 2,జనసేన అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీకి కేటాయించిన మూడు శాఖలపై మాత్రం ఫోకస్ పెట్టారు. ఉప ముఖ్యమంత్రిగా మిగిలిన శాఖలను ఆయన ఇటీవల కాలంలో పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఏర్పాటయిన తొలినాళ్లలో హోంశాఖపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు అప్పుడు సంచలనమే అయ్యాయి. హోంమంత్రికి చేతకాకుంటే తాను ఆ శాఖను తీసుకోవాల్సి వస్తుందని కూడా అని ఆయన ఒకరకంగా టీడీపీకి కేటాయించిన శాఖలపై కూడా కాస్త కటువుగానే వ్యవహరించేవారు. కానీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తమ పార్టీకి కేటాయించిన శాఖల పర్యవేక్షణకు మాత్రమే పరిమితమయినట్లు కనిపిస్తుంది. మిగిలిన శాఖల జోలికి ఆయన పోవడం లేదు.ప్రధానంగా తాను నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖతో పాటు అటవీ శాఖపై కూడా ఇప్పటికే పట్టు సంపాదించిన పవన్ కల్యాణ్ స్థానిక సంస్థలకు నిధులను విడుదల చేయడంలో సక్సెస్ అయ్యారు. గ్రామీణ రహదారులను మెరుగుపర్చేందుకు కూడా నిధులను కేటాయించారు. ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి సదుపాయాన్ని కల్పించేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలను కూడా రాష్ట్రానికి తీసుకు వచ్చి గ్రామీణాభివృద్ధి పాలనలో గతంలో ఎన్నడూ రాని విధంగా నిధులు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ నేతలతో ఉన్న సత్సంబంధాలతో మెరుగ్గా నిధులను రాష్ట్రానికి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇక తన పార్టీకి చెందిన కందుల దుర్గేష్ కు పర్యవేక్షిస్తున్న సినిమాటోగ్రఫీ, టూరిజంపైన కూడా పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా సినీ థియేటర్లలో బంద్ కు ఎగ్జిబిటర్లు పిలుపు నిచ్చిన తర్వాత పవన్ కల్యాణ్ స్వయంగా రంగంలోకి దిగారు. థియేటర్లలో సోదాలు, దాడులు చేయిస్తూ ఆహార పదార్థాల ధరలను తగ్గించేలా చర్యలు తీసుకున్నారు. తన సినిమా హరిహర వీరమల్లు రిలీజ్ కు ముందు ఈ బంద్ నిర్ణయం పై ఆగ్రహంతో పవన్ ఈ దాడులు చేయిస్తున్నారన్న విమర్శలు వినిపించినప్పటికీ థియేటర్లలో ఆహార వస్తువుల ధరలు పది నుంచి ఇరవై శాతానికి తగ్గిస్తూ యాజమాన్యాలు నిర్ణయం తీసుకోవడంతో పవన్ చర్యల వల్లనేనని ప్రజలు భావిస్తున్నారు. మరో ముఖ్యమైన శాఖ పౌర సరఫరాల శాఖ. ఈ శాఖ చాలా కీలకమైనది కూడా. పేదలతో నిత్యం టచ్ లో ఉండే శాఖ కావడంతో పవన్ దీనిపై కూడా దృష్టిపెట్టారు. పవన్ కల్యాణ్ నేరుగా రంగంలోకి దిగి రేషన్ దుకాణాలను ఈ రోజు నుంచి రెండు పూటలా నిర్వహించేలా ఆదేశాలు విడుదల చేయించగలిగారు. అంతేకాదు ఆదివారం కూడా రేషన్ సరుకులు ఇవ్వాలని తెలిపారు. రేషన్ ను గత ప్రభుత్వం వాహనాల ద్వారా అందచేయడం వల్ల ఎక్కువగా దుర్వినియోగం అవుతుందని, అందుకే రేషన్ దుకాణాల ద్వారానే పంపిణీ చేయాలని నిర్ణయించడం వెనక కూడా పవన్ కల్యాణ్ ఆలోచన ఉంది. రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు నూనె, పప్పు వంటి వస్తువులను కూడా చౌకగా సరఫరా చేయాలని నిర్ణయించారు.మొత్తం మీద పవన్ కల్యాణ్ మూడింటిపైనే దృష్టి పెట్టినట్లు కనిపిస్తుంది. తమకు అప్పగించిన శాఖల్లో వైఫల్యం ఉండకూదన్నది ఆయన ఆలోచనగా ఉంది.

# టెన్త్ వాల్యుయేషన్ లో తీవ్రమైన లోపాలు

విజయవాడ, జూన్ 2, ఆంధ్రప్రదేశ్‌లో 2025 మార్చిలో నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో వాల్యుయేషన్ లో తీవ్రమైన లోపాలు వెలుగులోకి వచ్చాయి. ఫలితంగా పాఠశాల విద్యాశాఖ అప్రమత్తమై చర్యలకు ఉపక్రమించింది. తొలిసారిగా, ఘోరమైన తప్పిదాలకు పాల్పడిన ఐదుగురు మూల్యాంకనాధికారులను సస్పెండ్ చేసినట్లు అధికారికంగా ప్రకటించింది.ఈసారి గాూల పరీక్షల ఫలితాలపై అనేక సందేహాలు తలెత్తడంతో విద్యార్థులు భారీగా రివాల్యుయేషన్, రీకౌంటింగ్ కు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 66,363 స్క్రిప్టులపై దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 64,251 రీవాల్యుయేషన్, కాగా 2,112 రీకౌంటింగ్ దరఖాస్తులు ఉన్నాయనేది స్వయంగా విద్యాశాఖ విడుదల గణాంకాలు చెబుతున్నాయి. ఈ స్క్రిప్టులలో 11,175 స్క్రిప్టుల్లో మార్కుల లోపాలు గుర్తించినట్లు తెలుస్తోంది. అంటే సుమారుగా 18% తేడాలు తేలాయి. మిగతా 55,188 స్క్రిప్టుల్లో ఎటువంటి మార్పులు రాలేదు.ఇటీవల వెలుగులోకి వచ్చిన ఒక ఉదాహరణ మరింత కలకలం రేపింది. ఓ విద్యార్థిని అన్ని సబ్జెక్టులలో 90కి పైగా మార్కులు సాధించగా, సోషల్ సబ్జెక్టులో కేవలం 23 మార్కులు రావడంతో ఆమె రీవాల్యుయేషన్ కు దరఖాస్తు చేసింది. రీవాల్యుయేషన్ ఫలితాలలో అదే సోషల్ సబ్జెక్టులో ఆమెకు 96 మార్కులు వచ్చాయి. ఆమె మొత్తం మార్కులు 575/600గా నమోదయ్యాయి. ఈ విషయం బయటకు రావడంతో, మిగతా విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన మొదలైంది. దీంతో రీవాల్యుయేషన్ కోసం ముందుకు వచ్చారు.

తేలిన లోపాలు ? విధాన పరమైన వైఫల్యాలు రీవాల్యుయేషన్ ప్రక్రియలో గుర్తించిన లోపాలు: టోటలింగ్ లోపాలు: మార్కుల మొత్తాన్ని తప్పుగా లెక్కించడం.

ఓఎంఆర్ లో మార్కుల నమోదు లోపం: స్క్రిప్ట్‌లో ఇచ్చిన మార్కులు ఓఎంఆర్ షీట్‌లో తప్పుగా మార్చిడి.మార్కులు ఇవ్వకపోవడం: కొన్ని సరైన సమాధానాలకు మార్కులు ఇవ్వకపోవడం లేదా శూన్యంగా ఉండిపోవడం.

ఇన్ని లోపాలు ఉన్నా మూడు స్థాయిల పర్యవేక్షణ వ్యవస్థ, అసిస్టెంట్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్లు , చీఫ్ ఎగ్జామినర్లు ? వాటిని గుర్తించడంలో విఫలమైంది. ఇది వ్యవస్థపై విశ్వాసాన్ని కుదిపేసింది.విద్యాశాఖ ఈ సందర్భాన్ని శిక్షణగా తీసుకుని, ముందుకు ఈ లోపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటోంది. 2026 నుండి నిర్వహించనున్న గాూల పరీక్షలలో ఓఎంఆర్ డిజైన్ మార్చడం, మూడు స్థాయిల పర్యవేక్షణను మరింత కఠినతరం చేయడం, తప్పుల పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించడం వంటి చర్యలను తీసుకోవాలని నిర్ణయించింది.

# శ్రీ శైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

కర్నూలు, జూన్ 2, తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం డ్యామ్‌కు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలోనే పలు నిపుణుల బృందాలు, ప్యానళ్లు, కమిటీలు డ్యామ్‌ను పరిశీలించాయి. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నుంచి నీరు కిందపడే ప్రాంతంలో భారీ గుంత ఏర్పడి.. అది అంతకంతకూ పెరిగి పునాదులు బయటపడే వరకు వెళ్లింది అంటున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ శ్రీశైలం డ్యామ్ దుస్థితిపై గతంలోనే ఆందోళన వ్యక్తం చేసింది. అసలు శ్రీశైలం డ్యామ్ ఎందుకు ప్రమాదంలో చిక్కుకుంది?.. ఎలా ఆ సమస్యను ఎలా పరిస్కరించాలనే చర్చ జరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర ప్లంజ్‌పూల్ గుంత పెద్దది కావడం వల్ల డ్యామ్‌కు ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు.డ్యామ్ దగ్గర నీరు భూమిని కోసుకుంటూ వెళ్లడంతో.. డ్యామ్ అడుగు భాగానికి కూడా ఆ గుంత వ్యాపిస్తుందని.. దాని వల్ల డ్యామ్ పునాదులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇలా శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. శ్రీశైలం డ్యామ్ స్పిల్‌వే నుంచి గేట్లు ఎత్తి నీళ్లు కిందకు వదిలిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు నేలపై పడితే గుంతలా ఏర్పడుతుంది. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర కూడా అదే జరుగుతోంది.. శ్రీశైలం డ్యామ్ గేట్లు తెరిచన సమయంలో నీళ్లు పడిన చోట భూమిపై గుంత ఏర్పడి ప్రాజెక్ట్ పునాదుల వరకు వెళుతోంది.. దానిని ప్లంజ్ పూల్ అంటారు. అలా నీళ్లు పడటంతో రివర్ బెడ్‌ను కోసేస్తోంది.. ఆ క్రమంలో గుంత పెద్దదిగగా మరుతుంది. అక్కడ గుంత చాలా లోతు ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వాస్తవానికి 1980లోనే ఈ సమస్య ఉందని గుర్తించారు.. దాని కోసం యాప్రాన్‌ను రక్షణగా నిర్మించారు. అలాగే ఇబ్బందులు రాకుండా స్టీల్ సిలిండర్లను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటుతో ఎత్తు నుంచి నీళ్లు కిందపడినా భూమి కొట్టుకుపోకుండా ఉంటుంది. కానీ 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కూడా కొన్ని కొట్టుకుపోగా.. మరికొన్ని ధ్వంసం అయ్యాయి. ఆ గుంతను సెట్ చేయడానికి, అక్కడ మళ్లీ స్టీల్ సిలిండర్లు పెట్టడానికి, ఆ ప్లంజ్ పూల్ విస్తరించకుండా తక్షణ ఏర్పాట్లు చేయడానికి.. ఎడమ, కుడి వైపుల నది ప్రవాహం ఎక్కువగా వచ్చిన సమయంలో కొండచరియలు విరిగిపడకుండా, కోతకు గురికాకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. గతంలో రిపేర్లకు రెండున్న కోట్లు అడిగితే రూ.40 లక్షలే ఇచ్చారని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. ప్లంజ్ పూల్ పూర్తిస్థాయిలో రీడిజైన్ చేయాలన్నారు. మోడ్రన్ జియో టెక్నికల్ ఎక్విప్‌మెంట్ ఉండాలని సూచించారు.. ఈ ఎక్విప్‌మెంట్ ఉంటే డ్యామ్‌కు ఇబ్బందులుంటే పసిగట్టి అలర్ట్ చేస్తుంది అంటున్నారు.గతంలోనే ఈ ప్లంజ్‌పూల్ గుంత వల్ల శ్రీశైలం డ్యామ్‌కు ఇబ్బంది ఉందని నిపుణుల బృందాలు హెచ్చరించాయి. అయితే ఇటీవల ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై అధ్యయనం కోసం రూ.14 కోట్లు మంజూరు చేసింది అంటున్నారు. ప్రాజెక్టులోని ప్లంజ్‌పూల్ సమస్యపై అధ్యయనం చేయడానికి సీడబ్ల్యూపీఆర్‌సీకి అనుమతి ఇవ్వాలని ఇంజనీర్లు ప్రభుత్వానికి నివేదిక పంపారు. అలాగే ఇటీవల దీనిపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో చర్చించారు. తెలంగాణ అధికారులు వెంటనే అధ్యయనం చేయించాలని కోరారు.. ఏపీ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని బోర్డు సూచించింది. ప్రాజెక్టు ఇంజనీర్లు చంద్రబాబు ప్లంజ్‌పూల్ సమస్య, మరమ్మతుల గురించి వివరించారు. దీనిపై ఏపీ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కేఆర్ఎంబీ సూచించింది. అయితే ఆ తర్వాత ఈ సమస్య పరిష్కారం దిశగా అడుగులుపడలేదు అంటున్నారు

నిండు కుండలా ప్రాజెక్టులు

భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు పెడుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల ప్రభావంతో?కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. జూరాల నిండుకుండలా ఉండగా? మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది.కొద్దిరోజులుగా ఏపీకి ఎగువన ఉన్న రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో కృష్ణమ్మ పరుగులు మొదలయ్యాయి. బేసిన్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ పరిధిలోని జూరాల నిండుకుండను తలపిస్తోంది. జూరాలతో పాటు సంకుశుల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారుజూరాలకు వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో? కొన్ని గేట్లు కొంత మేర పైకి ఎత్తిని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని కూడా ప్రారంభించారు. ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నారు.ఇక జూరాల నుంచి కృష్ణమ్మ పరుగులు పెట్టడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో డ్యామ్ లోని నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది ఉదయం రిపోర్ట్ ప్రకారం?. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 826 దాటింది. నీటినిల్వ 46 టీఎంసీలకుగా నమోదైంది. ఎగువ నుంచి 55,999 క్యూసెక్కుల వరద వస్తుండగా?ఔట్ ఫ్లో 800 ఉంది. వరద ప్రవాహం కొనసాగుతున్న క్రమంలో? నీటినిల్వలు మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంటుంది. ఫలితంగా శ్రీశైలం డ్యామ్ నిండడానికి మరికొన్ని రోజులు పడుతుంది. పూర్తిస్థాయిలో డ్యామ్ నిండాలంటే 885 అడుగులకు నీరు చేరాల్సి ఉంటుంది. పూర్తిస్థాయిలో నిండిన తర్వాత గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తారు. ఎగువ రాష్ట్రాల్లోనే కాకుండా ఏపీలోనూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో?. శ్రీశైలం ప్రాజెక్ట్ ఈసారి ముందుగానే నిండటం ఖాయంగానే కనిపిస్తోంది.మరోవైపు నాగార్జున సాగర్ లో పరిస్థితి చూస్తే ఇవాళ ఉదయం రిపోర్ట్ ప్రకారం నీటిమట్టం 512.4 గా ఉంది. ఇక 135.78 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్ ఫ్లో 10,176 గా ఉండగా? 10,176 క్యూసెకుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఇక పులిచింతల ప్రాజెక్టు వద్ద పరిస్థితి చూస్తే?. 159.77 అడుగుల నీటిమట్టం ఉంది. 25.29 టీఎంసీల నీటి నిల్వ ఉంది.ఇన్ ఫ్లో నిల్ ఉండగా? ఔట్ ఫ్లో 300 క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండిన తర్వాత? గేట్లు ఎత్తితే పులిచింతలకు భారీగా వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉంటుంది. మరోవైపు ప్రకాశం బ్యారేజీకి స్వల్పంగా వరద నీరు చేరుతోంది

# ఏపీలో బంగారం గనులు

కర్నూలు, జూన్ 2 ఆంధ్రప్రదేశ్‌లో ఖనిజాల అన్వేషణకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఖనిజాన్వేషణకు ఆహ్వానిస్తున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో సున్నపురాయి, మాంగనీస్, బంగారం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని ఉపయోగించుకుంటే పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయంటున్నారు. విజయవాడలో కేంద్ర గనుల శాఖ, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించిన సదస్సులో ఖనిజాన్వేషణ, వెలికి తీయడం, వేలం సహా పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఖనిజ నిల్వల వెలికితీతపై చర్చ జరిగింది. మైనింగ్ ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం సహకరిస్తుందని.. రాష్ట్రంలో ఖనిజాల అన్వేషణకు నోటిఫైడ్ ప్రైవేట్ ఏజెన్సీలను ఆహ్వానిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఖనిజాలను వాటిని ఉపయోగించుకుంటే పరిశ్రమల ముఖచిత్రం మారుతుందని వ్యాఖ్యానించారు.కేంద్ర గనుల శాఖ నిర్దేశించిన స్టేట్ మైనింగ్ రెడీనెస్ ఇండెక్స్‌లో ఏపీ మూడింట్లో 'ఏ' కేటగిరీలో నిలిచిందన్నారు మంత్రి కొల్లు రవీంద్ర. మైనింగ్ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉద్యోగాలు వస్తాయని.. ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అలాంటి వారికి ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఏపీలో ఖనిజాల అన్వేషణ, వాటిని వెలికితీయడంపై జీఎస్ఐ, ఐబీఎం, ఎంఈసీఎల్‌తో కలిసి సమావేశం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సదస్సులో గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎంఈసీఎల్ డైరెక్టర్ పంకజ్ పాండే, జీఎస్ఐ డైరెక్టర్ సత్యనారాయణ మహాపాత్రో, ఐబీఎం కంప్ట్రోలర్ ఆఫ్ మైన్స్ శైలేంద్ర కుమార్‌లు పాల్గొన్నారు. ఎగువ సీలేరులో 1,350 మెగావాట్ల పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నట్లు సీఎస్ విజయానంద్ తెలిపారు. ఏపీ జెన్‌కో ప్రాజెక్టులపై ఆయన అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని, శాఖల మధ్య సమన్వయం ఉండాలని ఆయన అన్నారు. అటవీ భూముల అనుమతుల కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కమలపాడు, యాగంటి, రాజుపాలెం, అరవేటిపల్లి, గడికోత, దిన్నేపల్లి ప్రాంతాల్లో పీఎస్‌పీ ప్రాజెక్టులకు డీపీఆర్‌లు సిద్ధం చేయాలని ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో జెన్‌కో విద్యుత్ ఉత్పత్తి 14 శాతం పెరిగిందన్నారు. రాష్ట్రంలో విద్యుత్ అవసరాలకు తగ్గట్టుగా వనరులను అభివృద్ధి చేయాలన్నారు. జెన్‌కో చేపట్టిన ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులకు సూచించారు. 2027 జనవరి నాటికి పోలవరం హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు పూర్తవుతుందని జెన్‌కో ఎండీ కేవీఎన్ చక్రధర్‌బాబు తెలిపారు.

# ఒకేసారి 3 లక్షల మందికి లబ్ది

విజయవాడ, జూన్ 2 ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి సర్కారు ఏర్పాటై.. మరికొన్ని రోజుల్లో ఏడాది పూర్తి కానుంది. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని రేంజులో ఘన విజయం అందుకుంది ఎన్డీఏ కూటమి. మొత్తం 175 స్థానాలకు గానూ.. 164 చోట్ల టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో తిరుగులేని మెజారిటీతో టీడీపీ కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. జూన్ 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్, మంత్రులుగా నారా లోకేష్ సహా కీలక నేతలు ప్రమాణ స్వీకారం చేశారు. అమరావతిలో జరిగిన ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరయ్యారు. అయితే ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం కొలువుదీరి వచ్చే జూన్ 12తో ఏడాది పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం భారీ శుభవార్త వినిపించనున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఏపీలో ఎన్డీఏ కూటమి సర్కారు ఏడాది పాలన పూర్తైన సందర్భంగా కొత్తగా నిర్మించిన 3 లక్షల ఇళ్లను ప్రారంభించి.. గృహప్రవేశాలు చేయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలిసింది. ఇందుకు జూన్ 12వ తేదీని ముహూర్తంగా నిర్ణయించినట్లు సమాచారం. మూడు లక్షల మంది పేదలకు ఇళ్లను అందించి.. అదేరోజు వారితో గృహప్రవేశాలు చేయించేలా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో జూన్ 12 వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. మూడు లక్షల ఇళ్లల్లో ఇప్పటి వరకూ 1.70 లక్షలు పూర్తికాగా.. మరో 60 వేల ఇళ్లు తుది దశలో ఉన్నాయి. గడువులోగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయించేందుకు ప్రభుత్వం అదనపు సాయం కూడా అందిస్తున్న విషయం తెలిసిందే.బీసీ, ఎస్సీ లబ్ధిదారులకు రూ.50 వేలు చొప్పున, ఎస్టీలకు రూ.75 వేలు చొప్పున ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు సాయం అందిస్తున్నారు. గడువులోగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేయించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ (హౌసింగ్) అజయ్ జైన్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై ప్రతిరోజూ జిల్లా కలెక్టర్లు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిత్యం సమీక్షిస్తున్నారు. పనులను గడువులోగా పూర్తి చేసేలా సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

# లోకేష్ కు పదోన్నతి...

## ఏకాభిప్రాయం సాధించిన టీడీపీ

కడప, జూన్ 2,లోకేష్ పదోన్నతికి సంబంధించి ప్రజలతో పాటు పార్టీ శ్రేణుల్లో చర్చకు తెరలేపారు. లోకేష్ పై ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని, సానుకూలతలను తెలుసుకునే ప్రయత్నం చేశారు.

అదే సమయంలో లోకేష్ పై ఉన్న అపోహలు, అప నమ్మకాలను పోయేలా సైతం సీనియర్లు, జూనియర్లతో మద్దతుగా మాట్లాడించారు.టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ వ్యూహం పక్కా ఉంటుంది. పార్టీలో ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు దాని కోసం బలంగా చర్చ జరగాలని భావిస్తారు. ఏకాభిప్రాయానికి ఎక్కువ శాతం ప్రయత్నిస్తారు. అందుకు తగ్గట్టు సానుకూలత వచ్చిన తరువాతే నిర్ణయం తీసుకుంటారు. ఆది నుంచి అదే వ్యూహం.

ఇప్పుడు లోకేష్ కు టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి విషయంలో సైతం అదే ఫార్ములాను అనుసరించారు. మహానాడు వేదికగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకటన ఉంటుందని అంతా భావించారు. అనుకూల మీడియాలో సైతం దీనిపైనే పెద్ద ఎత్తున కథనాలు వచ్చాయి. వ్యతిరేక మీడియాలో సైతం ఇదే హైలెట్ అయ్యింది. కానీ అందరి అంచనాలను తెరదించుతూ..మహానాడులో అటువంటి ప్రకటన రాలేదు. దీంతో పార్టీ శ్రేణుల్లో నిరాశ వ్యక్తమైంది. అయితే ఈ విషయంలో చంద్రబాబు సక్సెస్ అయ్యారు. లోకేష్ పదోన్నతికి సంబంధించి ప్రజలతో పాటు పార్టీ శ్రేణుల్లో చర్చకు తెరలేపారు. లోకేష్ పై ప్రజలకు ఉన్న అభిప్రాయాన్ని, సానుకూలతలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. అదే సమయంలో లోకేష్ పై ఉన్న అపోహలు, అప నమ్మకాలను పోయేలా సైతం సీనియర్లు, జూనియర్లతో మద్దతుగా మాట్లాడించారు. ఈసారి టీడీపీ మహానాడు అజెండా చూస్తే లోకేష్ ను ప్రొజెక్టు చేసేందుకు పక్కగా పనిచేసిందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే టీడీపీ భావి నాయకుడిగా లోకేష్ ను చూపించే ప్రయత్నం గట్టిగానే జరిగింది.

యనమల రామక్రిష్ణుడు లాంటి సీనియర్ నేతలు పక్కకు వెళ్లిపోయారు. కింజరాపు రామ్మోహన్ నాయుడులాంటి నేతలు క్రియాశీలకంగా కనిపించారు. మహానాడు వేదికగా జూనియర్లకు ఈసారి మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. అచ్చంగా చెప్పాలంటే లోకేష్ టీమ్ తోనే మాట్లాడించారన్న మాట. దాదాపు మాట్లాడిన వారంతా ఎన్టీఆర్, చంద్రబాబుతో పాటు లోకేష్ గురించి ప్రస్తావించారు. తద్వారా వారిద్దరి తరువాత టీడీపీ పగ్గాలు లోకేష్ కే అని తేలిపోయింది. ఈ విషయంలో చంద్రబాబు ఆలోచనకు తగ్గట్టుగానే మహానాడులో వ్యూహం ప్రకారం అంతా జరిగిపోయింది. అలా పూర్తి చేశారు కూడా.నాలుగు దశాబ్దాలుగా తెలుగుదేశం పార్టీని తన చేతిలో పెట్టుకున్నారు చంద్రబాబు. సగటు టీడీపీ కార్యకర్త అభిప్రాయం తెలుసు. వారి విషయంలో ఎలా వ్యవహరించాలో చంద్రబాబుకు తెలుసు. 1983 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసిన చంద్రబాబు టీడీపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. ఫలితాలు వచ్చిన కొద్దిరోజులకే టీడీపీలో చేరారు. కానీ 1985 మధ్యంతర ఎన్నికల్లో పోటీచేయలేదు. కేవలం టీడీపీ వ్యవహారాలు చూసుకుంటానని ఎన్టీఆర్ కు చెప్పారు. అది మొదలు సగటు టీడీపీ నాయకుడి నుంచి కార్యకర్త వరకూ అందరితో సంబంధాలు ఏర్పాటుచేసుకున్నారు. అనతికాలంలోనే పార్టీ యావత్ ను తన స్వాధీనంలోకి తెచ్చుకున్నారు. 1995లో టీడీపీలో సంక్షోభ సమయంలో ఎన్నెన్నో ప్రశ్నలు, చిక్కుముళ్లను అధిగమించారు చంద్రబాబు. పార్టీ ఎమ్మెల్యేలు, నేతలు, చివరికి నందమూరి కుటుంబసభ్యులు నందమూరి తారక రామారావును కాదని ..చంద్రబాబు వైపు మొగ్గుచూపారంటే పార్టీ శ్రేణుల్లో ఆయనపై అపార నమ్మకమే కారణం. అయితే దానిని వెన్నుపోటు అని..రాజకీయ దురాక్రమణ అని విశ్లేషకులు, ప్రత్యర్థులు రకరకాల పేర్లు పెట్టారు. కానీ ప్రజలు మాత్రం చంద్రబాబును ఆమోదించారు. పార్టీ శ్రేణులు మూడు దశాబ్దాల పాటు ఆయన నాయకత్వంలో పనిచేసిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.ఇప్పుడు లోకేష్ సైతం పార్టీ శ్రేణుల్లో అదే ఆత్మస్థైర్యాన్ని నింపారు. లోకేష్ క్రియాశీలకం అయిన తరువాత తెలుగుదేశం పార్టీ శ్రేణుల బాగోగులు చూసుకుంటున్నారన్న నమ్మకం కుదిరింది. దశాబ్ద కాలం కిందట ఇదే టీడీపీ శ్రేణులకు సైతం లోకేష్ పై ఎంతమాత్రం నమ్మకం లేకుండా పోయింది. కానీ పదేళ్లలో అన్నిరకాల ఇబ్బందులను అధిగమించారు లోకేష్. సీనియర్ల నుంచి కూడా అభ్యంతరాలు తొలగిపోయాయి. వారు సైతం లోకేష్ కు జైకొట్టక తప్పని పరిస్థితి. అటు చంద్రబాబు సమకాలీకులైన సీనియర్ల వారసులు సైతం లోకేష్ టీమ్ లోకి వస్తున్నారు. లోకేష్ వచ్చిన తరువాత టీడీపీ కార్యకర్తలు తలెత్తుకొని తిరుగుతున్నారని.. వారిని అన్నివిధాలా కాపాడుకోవడంలో సక్సెస్ అయ్యారని మహానాడు వేదికగా టీడీపీ నాయకులతోనే చెప్పించారు. లోకేష్ కు ఇప్పుడు వర్కింగ్ ప్రెసిడెంట్ ఇవ్వకపోవచ్చు కానీ..భవిష్యత్ లో పార్టీ పగ్గాలు ఆయనేవనని మాత్రం స్పష్టమైన సంకేతాలు పంపగలిగారు.



గాంధీభవన్‌లో తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, సీనియర్ ఉపాధ్యక్షులు కుమార్ మరియు శ్రీకాంత్ యాదవ్

# రోల్ మోడల్ గా తెలంగాణా రాష్ట్రం

**అమర వీరుల స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధి**
**25,35,964 లక్షల మందికి 20,617 కోట్ల రుణమాఫీ**
**ధాన్యం దిగుబడిలో తెలంగాణా అగ్రగామి**
**నీటిపారుదల రంగానికి పెద్దపీట**
**భూభారతి చట్టంతో భూరికార్డుల ఆధునీకరణ**
**మహిళల ఆర్థిక స్వావలంబనకు మహాలక్ష్మి పథకం**
**సన్న బియ్యం పథకం చరిత్రాత్మక ఘట్టం**
**వేగవంతంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం**
**రాజీవ్ యువ వికాసంతో యువతకు ఉపాధి**
**గ్లోబల్ హబ్ గా హైదరాబాద్**
**మెట్రో రైలు విస్తరణకు చర్యలు**
**30 వేల ఎకరాలలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం**
**-మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి**





తెలంగాణా రాష్ట్రాన్ని రోల్ మోడల్ గా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో పయనింప చేసేందుకు బృహత్తర ప్రణాళికలు రూపొందించుకున్నామని ఆయన వెల్లడించారు.

తెలంగాణా రైజింగ్-2047 పేరుతో విజన్ డాక్యుమెంట్ రూపొందిందని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణా రాష్ట్ర 12 వ ఆవిర్భావ వేడుకలను ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో సోమవారం ఉదయం జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్గం రూపొందించిన తెలంగాణా రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ విశిష్టతను ఆయన వివరించారు.

సంక్షేమం, సామజిక న్యాయం,గ్రీన్ ఎనర్జీ,ఇన్నో వేషన్, ఇండస్ట్రీ,టూరిజం ల అభివృద్ధికీ ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తుందన్నారు

తెలంగాణా రాష్ట్రాన్ని జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టడమే విజన్ డాక్యుమెంట్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గడిచిన 18 నెలలుగా 25 లక్షల 35 వేల 964 మందికి 20,617 కోట్ల రుణమాఫీ అమలు పరచామన్నారు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మీదట సాగు అయిన వానా కాలం,యాసంగి పంటల దిగుబడి యావత్ భారతదేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టిందన్నారు

పండిన పంటను ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడమే కాకుండా,కొనుగోలు చేసిన దాన్యానికి 24 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేసినట్లు ఆయన వివరించారు

అంతటితో ఆగకుండా వ్యవసాయ చరిత్రలోనే ముందెన్నడూ లేని రీతిలో సన్నాల ప్రోత్సాహనికీ గాను ఒక్కో క్వింటా ఒక్కింటికీ 500 రూపాయలు బోనస్ చెల్లించామన్నారు.

రైతుపక్షపాతిగా ప్రభుత్వం తీసుకున్న విధాన పర నిర్ణయాలు వ్యవసాయ రంగంలో అరుదైన రికార్డులు నమోదు చేసుకోవడం రాష్ట్ర ప్రభుత్వం సాధించిన విజయాలకు తార్కాణంగా నిలిచి పోసినన్నారు

అదే సమయంలో నీటిపారుదల రంగాన్ని ఆధునికరించేందుకు వినూత్న సంస్కరణలకు అంకురార్పణ చుట్టమన్నారు

నాగార్జున సాగర్ ఎడమ కాలువ నుండి ముక్త్యాల బ్రాంచ్ కెనాల్, జానాపహాడ్ బ్రాంచ్ కెనాల్ తో పాటు పలు ఎత్తిపోతల పథకాల ద్వారా రైతాంగానికి సమృద్ధిగా నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు

దానికి తోడు నాగార్జున సాగర్ ఎడమ కాలువ తో పాటు మూసి,శ్రీరాంసాగర్ స్టేజ్ 2 ద్వారా సమృద్ధిగా నీరు అందిస్తున్నామన్నారు.అంతే కాకుండా ఇప్పటికే ఉన్న ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించడంతో పాటు అవసరమైన ప్రతి చోట నీటి లభ్యతను దృష్టిలో పెట్టుకుని కొత్తగా ఎత్తిపోతల పథకాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు

ప్రధానంగా భూరికార్డులను ఆధునికరించి ప్రజల్లో ఏర్పడ్డ గందరగోళ పరిస్థితిలను నివారించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమలులోకి తెచ్చిందన్నారు

ఇప్పటికే మూడు నుండి 22 మండలాల్లో చేపట్టిన పైలట్ ప్రాజెక్టులు విజయవంతం అయ్యాయని దశల వారిగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు

అన్నింటికీ మించి మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు గాను మహాలక్ష్మి పథకాన్ని అమలు పరుస్తున్నామన్నారు

ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం,500 రూపాయలకె గ్యాస్ సిలిండర్ పంపిణీ, గృహజ్యోతి పథకం కింద ఉచితంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారుఇందిరా మహిళా శక్తి కేంద్రాలు,క్యాంటీన్లు,స్వయం సహాయక సంఘాలకు శ్రీనిధి పథకం ద్వారా రుణాలు అందించి వారి వారి ఆర్థిక స్థితిని బలోపేతం చేస్తున్నామన్నారు

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కండ్లలో వెలుగులు నింపేందుకే అర్హులైన ప్రతి నిరుపేదకు 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పంపిణీ పథకం దేశ చరిత్రలోనే సువర్ణాధ్యాయంగా ఆయన అభివర్ణించారు

సాలీనా 13 వేల కోట్ల పై చిలుకు వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 3.10 కోట్ల మందికి అంటే రాష్ట్ర జనాభాలో 84 శాతానికి ఉచితంగా నాణ్యమైన సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక ఘట్టంగా ఆయన పేర్కొన్నారు

పేదల జీవితాల్లో విపలవాత్మకమైన మార్పు తీసుకు రావాలి అన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు

చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరాను మరింత సజావుగా సాగించేందుకు వీలుగా ఈ జూన్,జులై,ఆగస్ట్ మసాలకు సంబంధించిన సరుకులను ఒకేసారి లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నట్లు ఆయన ప్రకటించారు

అర్హులైన ప్రతి ఒక్కరికి 18 కిలోలు,అంత్యోదయ లబ్ధిదారులకు 105 కిలోలు,అన్నపూర్ణ లబ్ధిదారులకు 30 కిలోల బియ్యం పంపిణీ ఒకేసారి అందిస్తున్నట్లుఆయన తెలిపారు

అర్హులైన నిరుపేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు అందించనున్నట్లు ఆయన తెలిపారు.కొత్త తెల్ల రేషన్ కార్డు దారుల ధరఖాస్తు లు ఆమోదం పొందాయని ఆయన తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతుందని,అర్హులైన వారందరికీ ఐదు లక్షల ఆర్థిక సహాయం అందించనున్నట్లు ఆయన తెలిపారు

అదే సమయంలో ప్రజా ఆరోగ్యాన్నీ దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యశ్రీ ద్వారా సంవత్సరానికి పది లక్షల రూపాయల వరకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామన్నారు

తెలంగాణా రాష్ట్ర వైద్య ఆరోగ్య మౌలిక సదుపాయాల కార్పొరేషన్ ద్వారా నూతనంగా ఆసుపత్రిలు,క్రిటికల్ కేర్ బ్లాక్స్,నర్సింగ్ కళాశాలలు నిర్మిస్తున్నామన్నారు

వీటన్నింటికీ తోడు అతి ముఖ్యమైన యువతకు ఉపాధి, విద్యావకాశాలు మెరుగు పరిచి వారికి ఉపాధి అవకాశాలు కలిపించేందుకు గాను రాజీవ్ యువ వికాసం ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు

అదే సమయంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు షి-టీమ్స్,లీగల్ అవేర్ నెస్ ప్రోగ్రాములతో పిల్లలకు,మహిళలకు రక్షణ ఏర్పాట్లు చేశామన్నారు

ముఖ్యంగా హైదరాబాద్ మహా నగరాన్ని గ్లోబల్ హబ్ గా తీర్చి దిద్దేందుకు గాను గ్లోబల్ సమ్మిట్,మిస్ వరల్డ్, బయో ఆసియా వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు

నగర అభివృద్ధిలో బాగామైన మెట్రో రైలు విస్తరణతో పాటు 30 వేల ఎకరాలలో ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి రూట్ మ్యాప్ రూపొందించామన్నారు

జిల్లా స్థాయిలో అమలు జరుగుతున్న పథకాలపై ఆయన స్పందిస్తూ అధికారులు పారదర్శకంగా పనిచేయాలని ఉద్బోధించారు.

ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని సూచించారు

సూర్యాపేట జిల్లా విషయానికి వస్తే జిల్లాలో 5 లక్షల 85 వేల 464 ఎకరాల వ్యవసాయ భూమి సాగులోకి వచ్చిందన్నారు.అందుకు అవసరమైన నీటిని నాగార్జున సాగర్ ఎడమ కాలువ,మూసి,ఎస్.ఆర్.ఎస్.పి సెకండ్ ఫేస్ ల నుండి అందిస్తున్నామన్నారు

జిల్లాలో ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ, కొత్త ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు వేగవంతంగా కోనసాగుతున్నాయన్నారు.

29.02 కోట్ల అంచనా వ్యయంతో నాగార్జున సాగర్ ఎడమ కాలువ,184.60 కోట్ల తో ముక్త్యాల బ్రాంచ్ కెనాల్,52.11 కోట్లతో జాన పహడ్ బ్రాంచ్ కెనాల్ లను అధినికరిస్తున్నామన్నారు

దానికి తోడు హుజుర్నగర్, కోదాడ డివిజన్ లలో 13 కోట్ల అంచాన వ్యయంతో నూతన కార్యాలయ భవనాల నిర్మాణం చేపట్ట బోతున్నట్లు ఆయన తెలిపారు

ఒక్క సూర్యాపేట జిల్లాలోనే 50,992 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 755.35 కోట్ల విలువ చేసే 3,25,601 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 550.54 కోట్ల నగదును రైతుల ఖాతాలో జమ చేశామన్నారు

సన్నాలు పండించిన రైతులకు ప్రభుత్వం క్వింటా ఒక్కింటికీ అందించే 500 రూపాయల బోనస్ కింద 7,128 మంది రైతులకు 25.17 కోట్లు చెల్లించామన్నారు

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఒక్క సూర్యపేట జిల్లాలోనే 3 లక్షల 26 వేల 057 మంది రైతులకు ఉచితంగా 6,258 మెట్రిక్ టన్నుల నాణ్యమైన సన్న బియ్యాన్ని పంపిణీ చేశామన్నారు

ఈ జూన్ నుండి జూన్,జూలై,ఆగస్టు మాసాలకు సంబంధించిన రేషన్ ను ఒకేసారి అందించాలన్న కోణంలో 18,766 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీని ప్రారంభించామన్నారు

అర్హులైన వారందరికీ కొత్తగా తెల్ల రేషన్ కార్డుల మంజూరికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపధ్యంలో సూర్యాపేట జిల్లా నుండి ప్రభుత్వానికి అందిన 22,913 ధరఖాస్తు లకు గాను ఇప్పటి వరకు 9,529 ధరఖాస్తు లకు ఆమోదం లభించిందన్నారు

అదే విదంగా ఇప్పటికే ఉన్న తెల్ల రేషన్ కార్డులలో కొత్తగా 45,701 మంది కుటుంబ సభ్యులను నమోదు చేశామన్నారు

మహాలక్ష్మి పథకంలో భాగంగా ఈ జిల్లాలో ఇప్పటి వరకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం చేసిన మహిళలకు 153.8 కోట్లు ఆదా అయ్యిందన్నారు.అదే విదంగా 1.62 లక్షల కుటుంబాలకు గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు మొత్తం 4.61 లక్షల సిలిండర్లు పంపిణీ చేశామన్నారు.

అంతే గాకుండా 607 మంది రైతులకు 1,876 ఎకరాలలో డ్రిప్ ఇరిగేషన్ కై 3.58 కోట్లు సబ్సిడీ అందించినట్లు ఆయన వివరించారు.1,54,220 లక్షల మంది రైతులకు 116.42 కోట్ల వ్యయంతో ఉచిత విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేశామన్నారు

విద్యారంగంలో 20.40 కోట్ల వ్యయంతో 571 పాఠశాలలను అదునికరించినట్లు ఆయన వెల్లడించారు

నీటిపారుదల రంగం నుండి విద్యావ్యవస్థ వరకు ప్రక్షాళన చేసి 2047 నాటికి తెలంగాణా రాష్ట్రాన్ని యావత్ భారతదేశంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## మంఘాలహాట్‌లో తెలంగాణా అవతరణ దినోత్సవ వేడుకలు





**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** సోమవారంనాడు గోషామహల్ నియోజకవర్గం లోని మంఘాలహాట్ ప్రాంతంలో శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణా అవతరణ దినోత్సవం ఘనంగా జరుపబడింది. మెట్టు సాయి చైర్మన్ ఫిషరీస్ కార్పొరేషన్ ముఖ్య అతిధిగా పాల్గొని నియోజకవర్గం లో ఏ సమస్యలు వున్న పరిష్కారం చేస్తానని 6 గ్యారెంటీ లు అందరికి అందేవిధంగా చర్యలు తీసుకొంటానని కార్యకర్తల కు అందుబాటులో వుంటూ వారి అభ్యునతికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో పరమేశ్వరి సింగ్ మాజీ కార్పొరేటర్, బద్దం సతీష్ గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు, శామ్ సింగ్ బి బ్లాక్ ప్రెసిడెంట్. బబ్లు సింగ్ గోషామహల్ డివిజన్ ప్రెసిడెంట్. సుభాష్ జాంబాగ్ ప్రెసిడెంట్, శెంకర్ సింగ్ మంఘాలహాట్ ప్రెసిడెంట్,ఇఫతేఖర్ సేవాదళ్ సిటీ వైస్ ప్రెసిడెంట్, మనోజ్ సింగ్ సేవాదళ్ ప్రెసిడెంట్, ఆరిఫ్ సీనియర్ లీడర్ ఘోస్ ఉద్దీన్, అఫెద్దీన్ సీనియర్ నాయకులు, చేతన్ యూత్ కాంగ్రెస్ జిల్లా జెనరల్ సెక్రటరీ. రాబర్ట్,తదితరులు భారీ ఎత్తున నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఏం చేయాలి... కేసీఆర్ అంత్మథనం



హైదరాబాద్, జూన్ 2, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), గతంలో తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్), కేసీఆర్ రాజకీయ విజన్‌కు కేంద్ర బిందువు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ పార్టీ కీలక పాత్ర పోషించింది. 2001లో స్థాపితమైన ఈ పార్టీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షలను రాజకీయంగా సమీకరించి, 2014లో రాష్ట్ర సాధనను సాకారం చేసింది. కేసీఆర్ బీఆర్ఎస్‌ను గ్రామీణ, పట్టణ ఓటర్లను ఆకర్షించే విధంగా నిర్మించారు. సంక్షేమ పథకాలు, రైతు సమస్యలపై దృష్టి, రాష్ట్రాభివృద్ధి కార్యక్రమాలు దీని బలం. 2022లో టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి, జాతీయ రాజకీయాల్లో పాత్ర పోషించాలనే కేసీఆర్ లక్ష్యం స్పష్టమైంది. అయితే, 2023 ఎన్నికల్లో ఓటమి, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడం పార్టీకి సవాళ్లను తెచ్చింది.తెలంగాణ జాగృతి, కేసీఆర్ కుమార్తె కవిత నేతృత్వంలో, తెలంగాణ సంస్కృతి, ఆకాంక్షలను బలోపేతం చేసే సాంస్కృతిక ఉద్యమం. ఇది కేసీఆర్ రాజకీయ దృష్టికి భావజాల బలాన్ని జోడించింది. తెలంగాణ జాగృతి సాహిత్యం, కళలు, సంప్రదాయాలను పరిరక్షించడం, ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో రాష్ట్ర గుర్తింపును బలపరిచింది. ఇది బీఆర్ఎస్‌కు భావజాల ఆధారాన్ని అందించింది. జాగృతి కార్యక్రమాలు యువత, మహిళలను ఆకర్షించడంలో కీలకంగా ఉన్నాయి. అయితే, కవిత రాజకీయ పరిణామాలు, ఇటీవలి ఆరోపణలు ఈ సంస్థ ప్రభావాన్ని కొంత దెబ్బతీశాయి.కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్), కేసీఆర్ కుమారుడిగా, బీఆర్ఎస్‌లో రెండవ అతి ముఖ్యమైన నాయకుడిగా ఉన్నారు. ఆయనను 'మూడో కన్ను'గా పేర్కొనడం ఆయన వ్యూహాత్మక దృష్టి, ఆధునిక రాజకీయ సాంకేతికతలో నైపుణ్యాన్ని సూచిస్తుంది. కేటీఆర్ బీఆర్ఎస్‌లో యువ నాయకుడిగా, సామాజిక మాధ్యమాలను వినియోగించడంలో, పార్టీ సందేశాన్ని ఆధునిక ఓటర్లకు చేరవేయడంలో నైపుణ్యం కనబరిచారు. ఐటీ, పరిశ్రమల మంత్రిగా హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ హబ్‌గా మార్చడంలో ఆయన పాత్ర గణనీయం. కేటీఆర్ పార్టీలో ఆధునికీకరణకు, యువతను ఆకర్షించడానికి కృషి చేస్తున్నారు. ఆయన సోషల్ మీడియా వేదికల్లో చురుకైన ఉనికి, ప్రతిపక్షాలపై సమర్థవంతమైన విమర్శలు బీఆర్ఎస్‌కు కొత్త ఊపును తెచ్చాయి. అయితే 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత, కేటీఆర్‌పై పార్టీని పునరుద్ధరించే బాధ్యత ఉంది. ప్రతిపక్షంలో ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం, పార్టీ క్యాడర్‌ను ఏకతాటిపైకి తీసుకొచ్చే సవాల్ ఆయన ముందుంది.కేసీఆర్ రాజకీయ వ్యూహం బీఆర్ఎస్ (రాజకీయ శక్తి), జాగృతి (సాంస్కృతిక బలం), కేటీఆర్ (వ్యూహాత్మక ఆధునిక దృష్టి) కలయికతో బలపడింది. ఈ మూడు అంశాలు కేసీఆర్ నాయకత్వానికి సమగ్రతను అందిస్తాయి.: కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ స్థానిక సమస్యలను జాతీయ స్థాయిలో లేవనెత్తడం, జాగృతి ద్వారా సాంస్కృతిక గుర్తింపును బలోపేతం చేయడం, కేటీఆర్ ద్వారా ఆధునిక రాజకీయ సాంకేతికతలను వినియోగించడం ఈ వ్యూహం బలాలు. 2023 ఎన్నికల ఓటమి, జాతీయ స్థాయిలో పార్టీ విస్తరణలో ఆటంకాలు, కవితపై ఆరోపణలు వంటివి బీఆర్ఎస్‌కు సవాళ్లుగా ఉన్నాయి. కేటీఆర్ ఈ సవాళ్లను అధిగమించి, పార్టీని మళ్లీ బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది.

## సింగరేణి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 2:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని మందమర్రి, రామకృష్ణపూర్ ఏరియాలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి జీ.ఎం జి. దేవేందర్ హాజరై మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించి,రామాలయం సెంటర్‌లో ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో, మరియు సింగరేణి హై స్కూల్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రొఫెసర్ జయశంకర్ మరియు అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ ముందుగా పట్టణ ప్రజలకు,అధికారులకు,ఉద్యోగులకు, సింగరేణితో ప్రత్యక్షంగా పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికి 11 వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అమరవీరుల ప్రాణాల త్యాగం ఫలితంగానే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.



తెలంగాణ రాష్ట్ర సాధన కై సకల జనుల సమ్మెలో పాల్గొని రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన సింగరేణి ఉద్యోగుల పాత్ర కీలకమైనదని అన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఇప్పటికీ 11 సంవత్సరాలు గడిచిందని ఈ కాలంలో సింగరేణి సంస్థ ఎంతో అభివృద్ధిని సాధించిందని అన్నారు. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులు మరింత ఉత్సాహంతో సంస్థ యొక్క అభివృద్ధికి తోడ్పాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచెస్ సెక్రెటరీ అక్బర్ అలీ, మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఐఇడి రాజన్న, సివిల్ ఎస్ ఈ రాము, డివైపిఎం ఎం.డి ఆసిఫ్, రెస్క్యూ ఇంచార్జ్ రామ్మోహన్ పాల్గొన్నారు.

## అమర వీరుల త్యాగ ఫలితమే తెలంగాణ ఆవిర్భావం

## హమున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 2:తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు జాతీయ పతాకావిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల విద్యార్థుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి ఈనాటికి 11 వసంతాలు పూర్తి అయినవి. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2 నాడు రాష్ట్ర అవతరణ పండుగ నిర్వహించడం జరుగుతుంది. తెలంగాణ అవతరణ దినోత్సవం అనేది తెలంగాణ రాష్ట్ర అవతరణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ పండుగ. ఇది అన్నీ జిల్లాలో ఉత్సవాలు జరుగుతాయి, మండల స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ పురస్కారాలు అందించడం జరుగుతుంది. విద్యుత్ దీపాలతో కార్యాలయ భవనాన్ని అలంకరించడం జరిగింది. అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరినారు ఆరున్నరథ శబ్దాలు ఆకాంక్ష 28న రోజు తెలంగాణ స్వరాస్యమై నిలిచిన రోజు స్వరాష్ట్రాన్ని సాధించి అమరులకు నివాళులు అర్పించిన రోజు అని తెలిపాటు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగు, మున్సిపల్ ఇంజనీర్ ఎం సుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ సందీప్, సానిటరీ ఇన్స్పెక్టర్ వి. శ్యాంసుందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బంగారు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఏ రాణి హెల్త్ అసిస్టెంట్ ఎం.ఏ. సమీర్, జూనియర్ అసిస్టెంట్లు రాజ్ కుమార్,ఈ వసంత్, పున్నం చందర్, విమల రాణి, వార్డు ఆఫీసర్లు,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోపికృష్ణ, సిస్టం మేనేజర్ శిరీష్ డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, సిస్టమ్ అసిస్టెంట్ వి ప్రభాకర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ వర్కర్ సిహెచ్ రాజశేఖర్, మెప్మా సిబ్బంది ఏ రఘురాం ఇన్చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్, 24 వార్డుల రీసోర్స్ పర్సన్లు, ఓబీలు వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 2:చెన్నూరు నియోజకవర్గం మందమర్రి మార్కెట్ లో జనసేన పార్టీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నాయకులు మాయ రమేష్, ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. సకల జనుల పోరాటం తెలంగాణ ప్రజలు అందరు కలిసి సాధించుకున్న తెలంగాణ అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ సీనియర్ నాయకులు దీక్షితులు గారు వచ్చి జాతీయ పథాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యూత్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల సుధాకర్, నాయకులు, కలవల అశోక్, మర్రి ఐలయ్య, వెంకటరావు, వెంకటేష్, శీను, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మద్దతుతోనే తెలంగాణ ఏర్పడింది : బీజేపీ నేతలు దీపక్ రెడ్డి, గౌతమ్ రావు.




భారతీయ జనతా పార్టీ మద్దతుతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం అవతరించిందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి అన్నారు. అనంతరం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ నగర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ 2014 లో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దోచుకున్నాయని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా బీజేపీ సీనియర్ నేత గౌతమ్ రావు మాట్లాడుతూ ఏ లక్ష్యం కోసమైతే తెలంగాణ ఏర్పడిందో ఆ లక్ష్యాన్ని, ఆ ఆశయాన్ని సాధించడంలో కేసీఆర్, రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు ఆనంద్ గౌడ్, ఓ. శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ గౌడ్, నంద కిషోర్, పందిర్ల ప్రసాద్, వినోద్ యాదవ్, యశ్వంత్, అమృత, అనంత లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా కేంద్రం లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించిన చీఫ్ విప్, డా// పట్నం మహేందర్ రెడ్డి వేడుకల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి**



ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్ 2: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకలలో ముఖ్యఅతిధిగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ డా// పట్నం మహేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి లతో కలిసి చీఫ్ విప్ డా// పట్నం మహేందర్ రెడ్డి పోలీసు గౌవర వందనాన్ని స్వీక రించారు.

ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ జిల్లా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను, వాటి ప్ర్రగతిని సందేశం ద్వారా వివరించారు

జిల్లాలోని అర్హులైన నిరుపేదలకు నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తద్వారా గూడులేని పేదలకు నీడకల్పించి వారి భవిష్యత్తుకు భరోసాకల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

రైతుల భూ సమస్యలను పరిష్కరించి, వారికి నమ్మకం కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వము భూ భారతి చట్టాన్ని తీసురావటం జరిగిందని, రైతులకు భూ భారతి చట్టం పై అవగహన కల్పించుటకు 3వ తేది నుండి 20 వ తేది వరకు జిల్లాలో అన్ని గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.




రాజీవ్ యువ వికాస పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా రూపకల్పన చేసిందని, ఎంపికైన లబ్ధిదారులకు అర్హత మేరకు రుణాలు అందించి, వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని పెట్టిందన్నారు.

రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి ఎకరానికి 12 వేల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారని. రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైతుల ఖాతాల్లో నగదు జమచేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తోకలిసి తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన 4 గురి కుటుంబ సభ్యులను శాలువా, పండ్ల బోకే తో సన్మానించారు. అలాగే మైనార్టీ శాఖ నుండి 5 మంది లబ్ధిదారులకు కుట్టుమిషన్లు చీఫ్ విప్ పంపిణీ చేశారు. తదుపరి వ్యవసాయ పంటలలో అధిక దిగుబడులు సాధించేందుకు శాస్త్రవేతలు ఎంపిక చేసిన నాణ్యమైన విత్తనాలను 5 మంది రైతులకు చీఫ్ విప్ చేతుల మీదుగా అందజేశారు. జిల్లా నుంచి కేంద్ర, రాష్ట్రస్థాయిలో ఎంపికై ఉత్తమ ప్రతిభను కనబర్చి బంగారు, వెండి పతకాలు సాధించిన 17 మంది క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందించారు. 2024-2025 సంవత్సరంలో 10 వ తరగతిలో రాష్ట్రస్థాయిలో అత్యదిక మార్కులు సాధించి, జిల్లాను అగ్రస్థానంలో నిలబెట్టిన ముగ్గురు విద్యార్థులకు ప్రశంసా పత్రాలను జిల్లా కలెక్టర్ తో కలిసి చీఫ్ విప్ అందించి, భవిష్యత్తులో వారు అనుకున్న లక్ష్యాలను సాధించాలని చీఫ్ విప్ ఆకాంక్షించారు.

అంతకుముందు కీసర చౌరస్తాలోని తెలంగాణ అమరవీరులు స్మారక చిహ్నము వద్ద పూల మాలలు వేసి, చీఫ్ విప్,టి జి ఎల్ సి డా// పట్నం మహేందర్ రెడ్డి, కలెక్టర్ గౌతమ్ పోట్రు, డిసిపి కోటిరెడ్డి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజయేందర్ రెడ్డి లు అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా కళాకారులు ఆలపించిన తెలంగాణ పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

ఈ వేడుకలలో డిఆర్ ఓ హరిప్రియ, కిసర ఆర్‌డీ ఓ, ఉపేందర్ రెడ్డి, ఇంచార్జ్ మైనార్టీ అధికారి జి. కాంతమ్మ, కలెక్టరేట్ ఎఓ ఎల్. రామోహన్, వ్యవసాయ శాఖ ఎడిఎ చంద్రకళ, డిఇఓ ఐ. విజయకుమారి, యువజన సర్వీసుల శాఖ అధికారి గోపాల్, సివిల్ సప్లై శాఖ డియం. సుగుణబాయి, డియస్ ఓ శ్రీనివాసరెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజిగిరి షరీఫ్ దర్గాను సందర్శించిన హుజరాబాద్ ఏసిపి



హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 2 జమ్మికుంట మండలం బిజిగిర్ షరీఫ్ గ్రామంలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల 07తేదీ శనివారం నుండి ప్రారంభం కానున్నది.ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట పట్టణ సిఐ ఎస్.రామకృష్ణ గౌడ్ దర్గాను సందర్శించి దర్గా వద్ద ట్రాఫిక్ నియంత్రణ గురించి బందోబస్తు గురించి కమిటీ కి సలహాలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని కోరారు.ఈ సందర్భంగా దర్గా కమిటీ హుజురాబాద్ ఏసిపి మాధవి ని శాలువాతో సన్మానించినారు.ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్,దర్గా కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధితెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రవాణా శాఖ కమిషనర్ రమేష్ ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కృష్ణ యాదవ్ కార్యదర్శి ఖాన్ ఉపాధ్యక్షులు శ్రీమతి ఎంజులారెడ్డి హనుమంత ఈశ్వర్ తోటి ఉద్యోగులు

## కెసిఆర్ కృషితో కల సహకారం... ఎమ్మెల్యే కృష్ణారావు




**కూకట్పల్లి (ప్రజబలం) జూన్ 02** :తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవము సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం బాలనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించి.అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలకు తెగించి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా సంకల్ప బలమే ఆయుధంగా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా పదేళ్ల తన పరిపాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్ని రంగాల్లోని కూడా దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది అనడంలో అతిశయోక్తి లేదని ఇందుకు కెసిఆర్ శాంతిభద్రతల విషయంలో కానీ, నీటి ప్రాజెక్టులు, ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు ,సంక్షేమ కార్యక్రమాలు ఇలా అన్ని రంగాల్లోని రాష్ట్రాన్ని ముందుకు నడిపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవము సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ,పండాల సతీష్ గౌడ్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి నాయకులు కార్యకర్తలు, మహిళ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండో విడత డిగ్రీ అడ్మీషన్లు ప్రారంభం




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 2** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరంకుగాను రెండో విడత డిగ్రీ అడ్మీషన్లు కొనసాగుతున్నాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ తెలిపారు. దోస్త్ లో జూన్ 08 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొగలరని అన్నారు. అదే విధంగా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలని విద్యార్థులను కోరారు. బీఎస్ బీజెడ్సీ, బీజెడ్సీఎస్, క్రాప్ ప్రొడక్షన్, డైరీ సైన్స్, ఎంపీసీఎస్, బీఏ హెచ్ఈపీ, కంప్యూటర్ సైన్స్, ఆఫీస్ మేనేజ్మెంట్, బీకాం వంటి కోర్సుల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కళాశాలలో అడ్మీషన్లపై ఏదైనా సందేహాలు ఉంటే కళాశాల దోస్త్ కో- ఆర్డినేటర్ ఎల్. రవీందర్ సెల్ 94911 14511, 9849689956 నెంబర్ లలో సంప్రదించాలని సూచించారు.

## తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం...
## సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 2(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి/సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని తెలంగాణ తల్లి విగ్రహానికి వినతి పత్రం అందజేసిన మాజీ సర్పంచులు గతంలో గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ ఎదుట ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ సర్పంచులు వినతి పత్రం అందజేశారు,జిల్లా సర్పంచుల జేఏసి ఆధ్వర్యంలో పెండింగ్ లోఉన్న బిల్లులు చెల్లించాలని మాజీ సర్పంచులు కోరారు,చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నట్లు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు,పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లించకపోవడంతో అవస్థలు పడాల్సి వస్తోందని వాపోయారు,పదవీ కాలం ముగిసి ఏడాదిన్నరైనా పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దారుణమని విచారణ వ్యక్తం చేశారు,తక్షణమే పెండింగ్ బిల్లులు చెల్లించి ఆదుకోవాలని మాజీ సర్పంచులు డిమాండ్ చేశారు,కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు రుక్మోదిన్, హేమలత అరవింద్ రెడ్డి, రాములు, ప్రకాష్,మల్లేశం, రాములు నాయక్, అనిత నర్సింలు, షఫీ, పహిమా తదితరులు ఉన్నారు.

## మున్సిపల్ లో 100 రోజుల ప్రణాళికపై అవగాహన ర్యాలీ



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 2బీ**మున్సిపాలిటీలో చేపట్టనున్న100 రోజుల ప్రణాళిక అవగాహన కార్యక్రమన్నీ పురస్కరించుకొని సోమవారం మున్సిపల్ కార్యాలయం వద్ద అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ నుండి బస్టాండ్ మీదుగా రామన్ కాలనీ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. “ఒక మార్పు అభివృద్ధి మలుపు” అనే నినాదంతో అభివృద్ధి బాటలో నడుద్దాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం అయిన జూన్ రెండవ తేదీ నా ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో వందరోజుల కార్యాచరణ ప్రణాళిక 100 (డేస్ యాక్షన్ ప్లాన్) నిర్వహించడం జరుగుతుందాని. వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో మొత్తం 50 అంశాలకు సంబంధించిన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు, మొదటి రోజైనా ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండా ఎగురవేసి అనంతరం ర్యాలీ నిర్వహించడం జరిగింది. పారిశుద్ధ్య కార్యక్రమలు, వనమహోత్సవం, ఇంకుడు గుంతల నిర్మాణం మొదలైన కార్యక్రమాలు. ఈ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా తమ సిబ్బంది ప్రతిరోజూ ఎంపిక చేసిన ఏరియాల్లో పర్యటించి వార్డు ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఇంకుడు గుంతల నిర్మాణం వనమాసభలో భాగంగా మొక్కలు నాటుట వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు. ఇంటింటి సర్వే నిర్వహించి ఇంటి నెంబర్లు లేని వారికి నెంబర్లు జారీ చేయడం ఇళ్లల్లో నివసించే చిన్న చిన్న వ్యాపారులను గుర్తించి వారికి వ్యాపారం లైసెన్స్ జారీ చేయడం. కాలనీలు బస్తీల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం వంటివి ఈ ప్రణాళికలో నిర్వహించబడతయని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగు, మున్సిపల్ ఇంజనీర్ ఎం సుమతి, మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ సందీప్, సానిటరీ ఇన్స్పెక్టర్ వి. శ్యాంసుందర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బంగారు శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఏ రాణి హెల్త్ అసిస్టెంట్ ఎం.ఏ. సమీర్, జూనియర్ అసిస్టెంట్లు రాజ్ కుమార్,ఈ వసంత్, పున్నం చందర్, విమల రాణి, 24 వార్డుల వార్డు ఆఫీసర్లు,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోపికృష్ణ, సిస్టం మేనేజర్ శిరీష్ డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి. శ్యాంబాబు, సిస్టమ్ అసిస్టెంట్ వి ప్రభాకర్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ వర్కర్ సిహెచ్ రాజశేఖర్, మెప్మా సిబ్బంది ఏ రఘురాం ఇన్చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్, 24 వార్డుల రిసోర్స్ పర్సన్లు, ఓబీలు వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు మరియు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అంతడుపుల నాగరాజుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఘన సత్కారం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 2:**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రాజ్ భవన్ లో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో తెలంగాణ ధూమ్ ధామ్ ఫౌండర్ అంతడుపుల నాగరాజును తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఘనంగా సత్కరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో సాంస్కృతిక ఉద్యమాన్ని ఊరు వాడ చాటిన అంతడుపుల నాగరాజుకు గవర్నర్ కార్యాలయం నుండి ప్రత్యేక ఆహ్వానం అందింది.

## పురపాలక సంఘం అధ్వర్యంలో భారి ర్యాలి
## పారిశుధ్య కార్మికులకు అప్రోన్స్ పంపిణి






**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 2** జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘంలోని మెప్మా, పరిశుద్య కార్మికులతో భారి ర్యాలి నిర్వహించారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పుర విధుల గుండా ర్యాలి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని 151 మునిసిపాలిటి పరిధిలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఒక మార్పు అభివృద్ధి వైపు మలుపు అనే నినాదంతో పట్టణంలోని ప్రతి పౌరుడు, మెప్మా మహిళల సహకారంతో అభివృద్ధి వైపు ముందడుగు వేస్తుందని, అభివృద్దికి పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని కమీషనర్ మహమ్మద్ అయాజ్ పిలుపునిచ్చారు. 100రోజుల ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు స్వచ్చందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు అప్రోన్స్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు ఏఈ నరేష్, వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, దీపిక, ఆర్ ఐ భాస్కర్, సీనియర్ అస్సిస్టెంట్ వాణి, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందం, మునిసిపల్, మెప్మా సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాలలు సమర్పించి అమరులైన తెలంగాణ ఉద్యమకారులను స్మరించుకొని 12వ సంవత్సరంలో అడుగుపెడుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ అధికారులకు ఉద్యోగులకు ఉద్యమ దండాలు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉద్యమం లో పాల్గొన్న అందరికీ శుభాకాంక్షలు, అమరవీరులకు జోహార్లు ఉద్యమ ఈ కార్యక్రమంలో tgo హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం బి కృష్ణ యాదవ్ tgos సిటీ బ్రాంచ్ అధ్యక్షుడు గండూరి వెంకటేశ్వర్లు కేంద్ర సంఘం సభ్యులు T. లక్ష్మణ్ గౌడ్ పాల్గొన్నారు.

### ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

భూపాలపల్లిప్రజలంతా కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రం 11 ఏళ్లు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈరోజు భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే జీఎస్సార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.

ఏళ్లకేళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు.

తరువాత తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్ర ఆర్ధికవృద్దికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అక్కడున్న వారితో ఎమ్మెల్యే ప్రతిన బూనారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో.. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తున్నదని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం భూపాలపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు..అదేవిధంగా, మున్సిపాలిటీ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీని నిర్వహించారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**లబ్ధిదారులకు పథకాలు పంపిణీ ,అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ -02 (ప్రజాబలం ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని
పరేడ్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా తన సందేశాన్ని వినిపించారు.ప్రియమైన సోదర సోదరీమణులకు నమస్కారం ...తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు విచ్చేసిన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, సిబ్బందికి, విద్యార్థులకు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటితో 11 ఏండ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాభినందనలు. స్వరాష్ట్ర సాధన పోరాటంలో అసువులు బాసిన అమర వీరులందరికీ ఘనంగా నివాళులు అర్పిస్తున్నాను. ఎందరో అమరవీరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఈ రోజు అన్ని రంగాల్లో దశ దిశలా వెలుగులు విరజిమ్ముతుంది. దేశంలో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నందుకు గర్వపడుతున్నాము. ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా, పారదర్శకత, జవాబుదారితనంతో రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నది. అభివృద్ధి,సంక్షేమం సమపాళ్లలో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలనా రథాన్ని పరుగులు పెట్టించడంలో సఫలీకృతమవుతున్నామని జిల్లా ప్రజలకు తెలియజేయుచున్నాను. ప్రజా ప్రభుత్వం ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు క్లుప్తంగా మీ ముందు ఉంచుతున్నాను.

నేతన్నకు భరోసా : సిరిసిల్లలోని నేతన్నలకు చేతి నిండా పనితో భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటూ ముందుకు వెళ్తుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని 64 లక్షలకు పైగా ఉన్న ఎస్ హెచ్ జీ సభ్యులకు ఏడాదికి ఉచితంగా రెండు ఏకరూప చీరల కోసం 4 కోట్ల 30 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ సిరిసిల్ల మరమగ్గాలకు కేటాయించడం జరిగినది. దీని ద్వారా జిల్లాలోని మరమగ్గాల ఆసాములు, కార్మికులు, అనుబంధ కార్మికులకు 8 నుంచి 10 నెలల వరకు ఉపాధి దొరుకుతుంది. సమగ్ర శిక్ష, వివిధ శాఖలకు 2025-26కు అవసరమైన స్కూల్ యూనిఫారం ఆర్డర్ల ను మరమగ్గాల మ్యాక్స్ సంఘాలకు 103 లక్షల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్ ను కేటాయించడం జరిగినది. నేతన్న పొదుపు పథకం కింద జిల్లాలోని 212 చేనేత, అనుబంధ కార్మికులు నమోదు చేయడం జరిగినది. మరమగ్గాల ఆసాములు, కార్మికులకు లబ్ది చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వం వేములవాడలో రూ. 50 కోట్ల కార్పస్ ఫండ్ తో గౌరవ ముఖ్యమంత్రితో యారన్ డిపోను ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించడం జరుగుతుంది. 4 వేల 111 మంది మరమగ్గాల కార్మికులకు 10% యారన్ సబ్సిడీ కింద రూ. 6 కోట్ల 91 లక్షలను విడుదల చేయడం జరిగినది.

రాజన్న ఆలయ అభివృద్ధికి శ్రీకారం: రాజన్న భక్తులకు సులువైన దర్శనం.. వసతి కల్పించేందుకు భారీగా నిధులు మంజూరు చేసి, శృంగేరి పీఠాధిపతులు, వాస్తు ఇతర పండితులు, వేములవాడ వాసులు, ప్రముఖుల సూచనలు, సలహాల మేరకు వేములవాడ ఆలయ విస్తరణ పనులకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నది. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి 2024-25 బడ్జెట్లో రూ. 50 కోట్లు, 2025-26 బడ్జెట్ లో రూ. 100 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించడం జరిగింది. ఆలయ అభివృద్ధి పనులకు గౌరవ సీఎం, ఇతర మంత్రులు భూమి పూజ చేశారు. విస్తరణ పనులకు శ్రీకారం చుట్టాము. రూ. 35 కోట్ల 25 లక్షల అంచనాలతో అన్నదాన సత్రం నిర్మాణానికి భూమి పూజ చేశాము. శ్రీ బద్దిపోచమ్మ ఆలయ విస్తరణ పనులు శరవేగంగా కొనసాగు తున్నాయి. గోశాలలో కోడెలను సంరక్షించేందుకు అన్ని వసతులతో గోశాలలను ఆధునీకరించడం జరుగుచున్నది. మూలవాగు బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరలోనే మొదలు పెడుతాము. బ్రిడ్జి నుంచి ఆలయం దాకా రోడ్డు విస్తరణ పనులకు రూ. 47 కోట్లు మంజూరు అయ్యాయి. త్వరలో పనులు ప్రారంభిస్తాము.

పేదల ఆత్మగౌరవ ప్రతీక ఇందిరమ్మ ఇండ్లు: సొంత ఇండ్లు ఉండాలనేది ప్రతి సామాన్యుడి జీవిత కల. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రజా ప్రభుత్వం అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. పేదల సొంత ఇంటి కల సాకారానికి అనుమతి ఇచ్చి.. నిధులు మంజూరు చేస్తూ ప్రోత్సహిస్తున్నది. అర్హులైన పేదలందరికీ ఇంటి నిర్మాణం నిమిత్తం లబ్ధిదారులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాము. జిల్లాలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి దశలో 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేయగా, ఇప్పటి వరకు 7 వేల 808 ఇంటి నిర్మాణ మంజూరు ఉత్తర్వులు పంపిణీ చేసి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నాము. ఫేజ్-1లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ. కోటి జమ చేసింది. మిడ్ మానేర్ ముంపు గ్రామాల ప్రజలకు 4 వేల 696 ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. జిల్లాకు అదనంగా మరో 1 వెయ్యి 750 ఇండ్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రుద్రంగి, భీమారం మండలాల్లో తహసీల్దార్ కార్యాలయాలు, వేములవాడ సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారు. త్వరలో ఈ చిరకాల స్వప్నం సాకారం కానున్నది.

తెలంగాణ రైజింగ్ -2047: తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతో తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ - 2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు. తెలంగాణ రైజింగ్-2047 కీలకాంశాలు తెలంగాణ రైజింగ్-2047 విజన్ లో నాలుగు కీలక అంశాలు ఉన్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలన, రూపకల్పన, ప్రపంచస్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యమిస్తారు. ఈ లక్ష్య సాధనకు ప్రభుత్వం ఇప్పటికే పలుచర్యలు చేపట్టింది.తెలంగాణ సమగ్రాభివృద్ధికి ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జి పాలసీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఈ విజన్ డాక్యుమెంట్ భవిష్యత్ తెలంగాణకు ఒక భగవద్గీత. ఇది తెలంగాణ రూపురేఖలనే మార్చేస్తోంది

భూ సమస్యల పరిష్కార వేదిక .. భూ భారతి చట్టం..: ధరణి చట్టంతో ప్రజలు, రైతులు పడుతున్న ఇబ్బందులు దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని రూపొందించింది. అన్ని రకాల భూ సమస్యల పరిష్కారానికి ఒకే వేదికగా మారనున్నది. పైలట్ ప్రాజెక్ట్ కింద జిల్లాలోని రుద్రంగి మండలాన్ని ఎంపిక చేసి, మండలంలోని 10 గ్రామాల్లో ప్రత్యేక రెవెన్యూ సదస్సులు నిర్వహించాము. త్వరలోనే ఆయా భూ సమస్యలు పరిష్కారం కానున్నాయి. అలాగే రేపటి నుంచి 20వ తేదీ దాకా జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రత్యేక రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నాము. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగంలో రాష్ట్రంలో 5 వేల మంది సర్వేయర్లకు శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జిల్లాలో 173 మంది శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోగా, వారికి 50 రోజుల శిక్షణ కొనసాగుతుంది.

రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు : రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసి వ్యవ"సాయం" అందిస్తున్నది ఈ ప్రభుత్వం. జిల్లాలో యాసంగి మే 01 నాటికి 2022-23 లో 2 లక్షల 56 వేల మెట్రిక్ టన్నులు, 2023-24లో 2 లక్షల 62 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారు. 2024-25లో 2 లక్షల 68 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం 244 కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేశాము. అవినీతికి తావులేకుండా ఈ-పాస్ ద్వారా రేషన్ కార్డులు కలిగిన వున్న వారికి ప్రతి నెల 3 వేల 300 మెట్రిక్ టన్నులు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలకు 220 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది.

ఇందిరా మహిళా శక్తి : జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా ఇందిరా మహిళ శక్తి లో భాగంగా జిల్లాలో 19 గ్రామ సంఘాలకు సీడ్స్ ఫెర్టిలైజర్ షాపులు నిర్వహించేందుకు లైసెన్స్ లు, పీ.వో.ఎస్. మిషన్లు అందించడం జరిగింది. 9 మండల సమాఖ్యలకు ఆర్టీసీ బస్సులను ఇప్పించడం జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధముగా మహిళా సంఘాల సభ్యులకు 191 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కేటాయించడం జరిగింది. బోయినపల్లిలో మొబైల్ ఫిష్ అవుట్ లెట్ ఇప్పించడం జరిగింది. 2025-26 జిల్లాలో 32వేల 269 విద్యార్థులకు మొదటి విడతగా మొదటి జత యూనిఫాం కుట్టడం పూర్తి అయినది. మిగితా యూనిఫాం కుట్టి అప్పగించడం జరుగుతుంది. త్వరలో మహిళా సంఘాలకు పెట్రోల్ బంక్, రైస్ మిల్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నది. జిల్లాలోని 4వేల 376 మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 542 కోట్ల రుణాలు (102 శాతం) ఇప్పించడం జరిగింది. రికవరీ శాతం 99. 76 శాతంతో రాష్ట్రస్థాయిలో జిల్లా రెండో స్థానంలో నిలిచి గౌరవ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నుంచి అవార్డు తీసుకోవడం జరిగింది.జిల్లాలోని 110 స్వశక్తి సంఘాలకు 102 కోట్ల 45 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలు అందించడం జరుగుతుంది.

అభయ హస్తం.. ఆరు గ్యారెంటీలు: మహాలక్ష్మీ గ్యారెంటీ పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం అమలు చేస్తున్నాము. జిల్లాలో 2023 డిసెంబర్ నుంచి మే 2025 వరకు 88 కోట్ల రూపాయల విలువైన 2 కోట్ల 25 లక్షల జీరో టికెట్ల పై మహిళలు ప్రయాణం చేశారు. మహిళలు ఉత్సాహ వంతంగా తమ విధి నిర్వహణకు, రాష్ట్రంలోని పుణ్య క్షేత్రాలు, పర్యాటక స్థలాలకు, బంధువులు, స్నేహితుల ఇండ్లకు ప్రయాణం చేస్తున్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకాన్ని ప్రారంభించింది. జిల్లాలో ఇప్పటి వరకు 1 లక్ష 2 వేల 958 కుటుంబాల బ్యాంక్ ఖాతాల్లో 11 కోట్ల 56 లక్షల రూపాయల సబ్సిడీ సొమ్ము జమ చేశాము.గృహ జ్యోతి పథకం మార్చి 2024 నుంచి మే 2025 వరకు మొత్తం 14 లక్షల 52 వేల 377 జీరో బిల్లులు జారీ చేసి, రూ. 54 కోట్ల 74 లక్షల లబ్ది చేకూర్చాము. జిల్లాలో లో-వోల్టేజిని నివారించేందుకు గతేడాది 106 నియంత్రికలు ఏర్పాటు చేశాము. ఈ ఏప్రిల్ నుంచి 10 నియంత్రికలు ఏర్పాటు చేశాము. 2024-25 సంవత్సరానికి గాను 1 వెయ్యి 307 వ్యవసాయ బావులకు నూతనంగా విద్యుత్ కనెక్షన్లు ఇవ్వటం జరిగినది. ఈ ఏప్రిల్ నుండి 59 విద్యుత్ కనెక్షన్లు ఇవ్వటం జరిగినది. జిల్లాలోని చందుర్తి మండలంలోని నర్సింగాపూర్, లింగంపేట, ఎన్గల్, కోనరావుపేట మండలం మర్రిమడ్ల, వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి, వేములవాడ అర్బన్ మండలం రుద్రవరానికి 33/11 విద్యుత్ ఉప కేంద్రాలు మంజూరై వివిధ దశల్లో ఉన్నాయి.

రైతన్నకు భరోసా.. సాగుకు జీవం: జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్ లు పూర్తి చేయిస్తూ జల కలను ప్రభుత్వం నెరవేరుస్తున్నది. కోనరావుపేట మండలం మల్కపేటలోని మల్కపేట రిజర్వాయర్ ప్యాకేజ్-9 కుడి కాలువ ద్వారా నీటిని ఇటీవల విడుదల చేశాము. వేములవాడ నియోజకవర్గంలోని 12 గ్రామాలకు సాగునీరు అందుతుంది. మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ ద్వారా కోనరావుపేట మండలం మల్కపేట, కనగర్తి, నాగారం, పల్లిమక్త, సుద్దాల, రామన్నపేట, మంగళపల్లి గ్రామాలకు, అలాగే వేములవాడ మండలం మారుపాక వరకు నీటిని విడుదల చేయడం జరిగింది. మల్కపేట మెయిన్ కెనాల్ కు 250 క్యూసెక్కులు విడుదల చేయడం జరిగింది. 8 వేల ఎకరాలకు సాగునీరు, అలాగే ఆయా గ్రామాలకు తాగునీరు అందుతుంది. మల్కపేట జలాశయం నుంచి సిరిసిల్ల నియోజక వర్గంలోని ఎల్లారెడ్డిపేట మండలంలోని సింగసముద్రం వరకు వెళ్లే గ్రావిటీ కాలువ పనులను పూర్తి చేసి, యాసంగిలో ఎండిపోయే ప్రమాదం ఉన్న ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి, బుగ్గ రాజేశ్వర తండా, అల్మా స్పూర్, కిష్టునాయక్ తండా, రాజన్నపేట, గొల్లపల్లి, దేవునిగుట్ట తండా, బాకూర్పల్లి తండా, తిమ్మాపూర్ గ్రామాలకు సుమారు 7 వేల ఎకరాలకు సాగునీటిని ఇవ్వడం జరిగినది. రుద్రంగి, మర్రిపల్లి చెరువు పనుల్లో పురోగతి: శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ స్టేజీ-2 ఫేస్-1లోని రుద్రంగి చెరువు (కలికోట సూరమ్మ చెరువు) సామర్ధ్యాన్ని 155 %ఎషెట్% నుంచి 450 %ఎషెట్% అలాగే మర్రిపల్లి చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని 8.90 %ఎషెట్% నుంచి 70.21 %ఎషెట్%కి పెంచే పనులు లక్ష్యాలకు అనుగుణంగా నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు పనులు శరవేగంతో కొనసాగుతున్నాయి. రుద్రంగి చెరువు అలుగు నిర్మాణ పనులు పూర్తి కాగా, మట్టి కట్ట, తూముల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. మర్రిపల్లి చెరువు కట్ట నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. కలికోట సూరమ్మ చెరువు, నాగారం చెరువు దాని సంబంధిత కాల్వల క్రింద 43 వేల 100 ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీస్, పిల్ల కాలువల సర్వే పనులు పూర్తయినవి. భూసేకరణ పనులు పురోగతిలో ఉన్నవి. దీని ద్వారా జిల్లాలోని 4 వేల 200 ఎకరాలు ఆయకట్టు సాగులోకి వచ్చును. లచ్చపేట రిజర్వాయర్ కు వచ్చే కాలువ పనులు సనుగుల వద్ద ప్రారంభం అయ్యాయి.అలాగే కొడిమ్యాల, పోతారం, సూరంపేట, లచ్చపేట, కొత్త చెరువు లెవెల్ ం450, సంబంధిత కాల్వల క్రింద గల 58 వేల 800 ఎకరాల ఆయకట్టుకు నీరందించేందుకు డిస్ట్రిబ్యూటరీస్, పిల్ల కాల్వల నిర్మాణము పురోగతిలో ఉన్నవి. పూర్తి అయిన తరువాత జిల్లాలో 40 వేల 285 ఎకరాలు సాగులోకి వచ్చును. అంతే కాకుండా రూ. 63.36 కోట్ల మిగిలిన పనుల అంచనాలకు మంజూరు ఇస్తూ, కొత్తగా టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు అనుమతి లభించింది. మిగిలిన పనులు చేపట్టేందుకు అవసరమైన భూమిని సేకరించే పనులు పురోగతిలో ఉన్నవి. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్ట్ లు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఇటీవల హామీ ఇచ్చారు.

వ్యవసాయ శాఖ: ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆద్వర్యంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన విధానం %-% రైతన్నకు నేస్తం( యథా బీజం %-% తథా సస్యం) పేరిట వానాకాలం 2025లో నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయడం జరుగుతుంది. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు.. సాగులో నూతన పద్ధతులు, ఆధునిక యంత్రాలపై అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు ముంగిట్లో శాస్త్రవేత్తల పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నది. వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో 222 మంది రైతుల కుటుంబాలకు 11 కోట్ల 10 లక్షల రూపాయలు భీమా కింద పంపిణీ చేశాము. రైతు భరోసా కింద 88 వేల 655 మంది రైతులకు.. 70 కోట్ల 3 లక్షల 39 వేల రూపాయలు పంపిణీ చేశాము. 46 వేల 535 మంది రైతులకు 370 కోట్ల 86 లక్షల రుణ మాఫీ చేశాము.

విద్యాశాఖ: వేములవాడలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పేద బడుగు, బలహీనవర్గాల పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందుబాటులోకి రానుంది. ఈ-రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ 25 ఎకరాల విస్తీర్ణంలో అద్భుతమైన క్రీడా ప్రాంగణాన్ని అందుబాటులోకి తీసుకురానున్నాము. విద్యార్థులు, ఉపాధ్యాయులకు రెసిడెన్షియల్ కాంప్లెక్స్ ఆవరణలో వసతి ఏర్పాటు చేయనున్నాము. సాంకేతికంగా అంతర్జాతీయ ప్రమాణా లతో కూడిన డిజిటల్ విద్యా బోధన చేసేందుకు అనుగుణంగా పాఠశాలలను డిజైన్ చేయిస్తుంది ప్రభుత్వం. అన్ని అధునాతన వసతులు కల్పించనున్నది. జిల్లాలోని 486 ప్రభుత్వ పాఠశాలల్లో ఐ.సీ.టీ. ల్యాబ్ సౌకర్యం కల్పిస్తూ డిజిటల్ మాధ్యమంలో బోధనను అందిస్తున్నది. ఈ విద్యాబోధన ద్వారా 38 వేలమంది విద్యార్థులు లబ్ధిపొందుతున్నారు. రుద్రంగి మండల కేంద్రంలో రూ. 42 కోట్లతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేయడం జరిగింది. అగ్రహారం డిగ్రీ కళాశాలలో రూ. 10 కోట్లతో మహిళా వసతి గృహం మంజూరు అయింది.

మెస్ కాస్మోటిక్ చార్జీలు ముడింతలు పెంపు: మెట్రిక్ 3 నుంచి 7వ తరగతి విద్యార్థుల భోజన ఖర్చులు రూ.950/- నుంచి రూ.1330/ అలాగే 8 నుంచి 10వ తరగతి వరకు రూ. 1100/- నుంచి రూ.1540, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు రూ.1500/- నుంచి రూ.2100 వరకు పెంచి, నిధులు మంజూరు చేయడం జరుగుతున్నది. ప్రీ మెట్రిక్ బాలికలకు సబ్బుల ఖర్చులు రూ.55 నుంచి రూ.175 అలాగే 8 నుంచి 10 తరగతి వరకు రూ.75 నుంచి రూ.275/-.. బాలురకు హెయిర్ కటింగ్ చార్జెస్ తో కలిపి 3 నుంచి 7 తరగతి వరకు రూ.62/- నుంచి రూ.150/, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు రూ.62/- నుంచి రూ.200/- పెంచి, మంజూరు చేయడం జరుగుతున్నది.

పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖ: జిల్లాలోని ఆయా గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధుల కింద 730 పనులకు రూ. 50 కోట్ల 29 లక్షల రూపాయలు మంజూరు కాగా, ఇట్టి పనులు పురోగతిలో ఉన్నాయి. గ్రామ పంచాయతీల్లో మౌలిక వసతుల ఏర్పాటు ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్, ఎస్.డీ.ఎఫ్, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, సాండ్ ఫండ్ కింద 190 (గ్రామ పంచాయతీ, ఇందిరా మహిళా శక్తి, సామాజిక, అంబేద్కర్, పాలశీతలీకరణ కేంద్రాల భవనాల నిర్మాణాలకు) రూ. 16 కోట్ల 51 లక్షలు మంజూరు అయ్యాయి. నేషనల్ హెల్త్ మిషన్ కింద 3 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనులకు రూ. 4కోట్ల 45 లక్షల పనులు, 16 ఉప కేంద్రాల నిర్మాణానికి రూ. 3 కోట్ల 20 లక్షలు మంజూరు అయ్యాయి. ఇట్టి పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలోని విద్యా సంస్థల్లో 36 అభివృద్ధి పనులను రూ. 72 లక్షలతో చేపట్టాము. రెండు స్కూల్ లలో ప్రహరీ గోడల నిర్మాణాన్ని రూ. 38 లక్షలతో ప్రారంభించాము. మొత్తం 34 మౌలిక వసతుల పనులను రూ. 2 కోట్ల 97 లక్షలతో ప్రారంభించాము.రోడ్ల నిర్మాణం, మరమ్మతుల కై సీ.ఆర్.ఆర్, ఇతర నిధులు మొత్తం రూ. 67 కోట్లతో.. 187 రోడ్ల నిర్మాణం, టెండర్ దశల్లో ఉన్నాయి. గతంలో వేసిన బీటీ రోడ్ల మరమ్మత్తు మరియు పునర్నిర్మాణం పనులను ఎం.ఆర్.ఆర్ గ్రాంటు క్రింద 13 పనులకు రూ. 14కోట్ల 90 లక్షలు మంజూరుకాగా, ఇట్టి పనులు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో పీ.ఎం.జీఎస్.వై నిధుల ద్వారా 4 వంతెనలు, 12 రహదారుల నిర్మాణానికి రూ. 59 కోట్ల 97 లక్షలు మంజూరు అయ్యాయి. 4 పనులు పూర్తి కాగా, మిగితావి అభివృద్ధి దశలో ఉన్నాయి.

రహదారులు %ఒ% భవనముల శాఖ: జిల్లాలో మానాల - మర్రిమడ్ల రహదారిపై కిలోమీటరు 5/0 నుంచి 9/150 వరకు (బీటీ రోడ్డు) నిర్మాణం జరుగుతుంది. దీంతో గిరిజన గ్రామాలు వికాస మార్గంలో నడిచే దిశగా ఒక కీలక అడుగుపడుతుంది. 18 వంతెనలు పనులు మొదలు పెట్టి 11 పనులు పూర్తి చేయడం జరిగినది. మిగితావి పురో గతిలో ఉన్నవి. పెద్దమ్మ స్టేజ్ %-% లింగన్నపేట రహదారి మధ్యలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టబడినది. వేగంగా పనులు కొనసాగుతున్నాయి. సిరిసిల్లలో కోర్టు భవనముల సముదాయముల నిర్మాణానికి రూ. 81 కోట్లు మంజూరు అయ్యాయి. ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారీ దశలో ఉన్నది. ప్రభుత్వ వైద్య కళాశాల, వసతి గృహముల నిర్మాణానికి రూ. 166 కోట్లు మంజూరు కాగా, వాటి నిర్మాణ పనులు వివిధ దశలో ఉన్నాయి. చందుర్తి- మోత్కు రావుపేట రహదారి నిర్మాణానికి అటవీ శాఖ అనుమతి లభించింది. త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుంది.

పరిశ్రమల శాఖ: టీ.ఎస్.ఐ.పాస్. విధానంలో దాదాపు 5 కోట్ల రూపాయల పెట్టుబడితో 9 పరిశ్రమలు స్థాపించ బడ్డాయి. 72 మందికి ఉపాధి కల్పించడం జరిగింది. టీ- ఐడియా, ప్రైడ్ క్రింద 73 పరిశ్రమలు/రవాణా వాహనాలకు దాదాపు రూ. 3 కోట్ల రాయితీగా అందించడం జరిగింది. ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ పథకం 29 యూనిట్లు రూ.153 కోట్ల మార్జిన్ మనీతో వివిధ బ్యాంకుల ద్వారా మంజూరు చేయబడి స్థాపించబడ్డాయి. నర్మాలలో 309 ఎకరాల్లో అగస్త్య ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయబడినది. 25 కోట్ల రూపాయల పెట్టుబడితో 80 మందికి ఉపాధి లభిస్తుంది. సిరిసిల్ల అపెరల్ పార్క్ లో గోకుల్దాస్ ఇమేజస్ పరిశ్రమ రూ.4 కోట్ల 50 లక్షల పెట్టుబడితో 950 మందికి ఉపాధి కల్పిస్తూ ప్రారంభించబడినది. రూ.65 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన టెక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్ ద్వారా 2 వేల మందికి జీవనోపాధి కల్పించడమైనది. టీ ప్రైడ్ పథకం కింద 42 మంది ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 1 కోటి 85 లక్షల సబ్సిడీ మంజూరు పత్రాలు అందజేస్తున్నాము.

స్త్రీ ,శిశు, దివ్యాంగుల సంక్షేమ శాఖ: 50 అంగన్వాడి భవనాల నిర్మాణాలకు ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ కింద రూ. 6 కోట్లు మంజూరు చేయడం జరిగింది. పదేళ్ళుగా పనులు నిలిచిపోయిన 46 అసంపూర్తి అంగన్వాడి కేంద్రాలకు డీ.ఎం.ఎఫ్.టీ కింద 3 కోట్ల 25 లక్షలు మంజూరు చేయడం జరిగింది. అన్ని అంగన్వాడీ కేంద్రాలకు అవసరమైన రిపేర్లకు 75 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. సఖి కేంద్రం నుంచి ఇప్పటివరకు 26 లైంగిక బాధితులు, 15 వరకట్న మరణాల కేసులలో 11 లక్షల 12 వేల 500 రూపాయలు పరిహారం ఇప్పించడం జరిగింది. ట్రాన్స్ జెండర్ ఆర్థిక స్వావలంబన పథకం కింద ఇద్దరు ట్రాన్స్ జెండర్లకు లక్ష రూపాయల చెక్కు అందించడం జరిగింది. 121 పోక్సో బాధితులకు 51 లక్షల 65 వేల రూపాయలు పరిహారం అందించడం జరిగింది. ఏ.డీ.ఐ.పీ కింద దివ్యాంగులను గుర్తించి 1 వెయ్యి 9 వందల 22 పరికరాలు పంపిణీ చేయడం జరిగింది. ఆర్.వీ.వై కింద 644 మంది వయోవృద్ధులకు రూ. 26 లక్షల 30 వేల విలువైన వెయ్యి 762 ఉపకరణాలు పంపిణీ చేయడం జరుగుతుంది. అన్ అకాడమీ బెంగళూరు ద్వారా కేజీబీవీ, అన్నీ రెసిడెన్షియల్ పిల్లలకు ఫౌండేషన్, ఐఐటీ జేఈఈ, నీట్ యూజీ ఫ్రీ ఆన్లైన్ కోచింగ్ తరగతులు కొనసాగించడం జరుగుతుంది. డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్)లో 24 మంది దివ్యాంగులకు ఉపాధి కల్పించడం జరిగినది. విజయవంతంగా కొనసాగుతున్నది.

వైద్య ఆరోగ్య శాఖ : తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు విప్లవాత్మక సంస్కరణలు చేపట్టింది. ప్రజలందరికీ కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని కొనసాగిస్తున్నది. ఆరోగ్య శ్రీ పరిమితిని రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచింది. వేములవాడ ఏరియా ఆసుపత్రి నందు ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 396 ప్రసవాలను విజయవంతంగా నిర్వహించాము. ఏరియా ఆసుపత్రి నందు 2డి ఎకో సేవలను ప్రాంభించాము. 5 పడకల డయాలసిస్ సెంటర్ ద్వారా 366 మంది కిడ్నీ ఫెయిల్యూర్ రోగులకు సేవలు అందించాము. నవ జాత శిశువుల కోసం 4 ఫోటో థెరపి యూనిట్లు ఏర్పాటు చేశాము. ఈ ఏడాది జనవరి నుంచి మే దాకా 5 వేల 281 మందికి 15 కోట్ల 22 లక్షల 7 వేల 838 రూపాయల విలువైన ఆపరేషన్లు ఉచితంగా చేశారు. పెద్దలింగాపూర్, పోతుగల్ లో కొత్త ఆరోగ్య కేంద్ర భవనాలు ప్రారంభించడం జరిగినది. వీర్నపల్లిలో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. రుద్రంగిలో ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయి. వేములవాడ మండల శాత్రాజుపల్లిలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగినది. సిరిసిల్ల జిల్లా ఆసుపత్రిలో ఈ ఏడాది ఇప్పటి దాకా 812 ప్రసవాలను విజయవంతంగా నిర్వహించాము.

తరువాయి భాగం 9 లో

# వేములవాడ టు అరుణాచలం పౌర్ణమి సందర్భంగా స్పెషల్ బస్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల గిరిప్రదక్షిణ చేయాలనుకునే భక్తులకు టీజీఎస్ఆర్టిసి వేములవాడ డిపో మేనేజర్ శుభవార్త తెలిపారు. పౌర్ణమి సందర్భంగా జూన్ 11వ తేదీన అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షణకు ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును నడపాలని టీజీఎస్ఆర్టీసీ వేములవాడ డిపో మరియు కరీంనగర్ నుండి నడపాలని నిర్ణయించింది.

ఇట్టి బస్సు జూన్ 9న సాయంత్రం వేములవాడ బస్టాండ్ నుండి బయలుదేరీ కరీంనగర్ కు చేరి అక్కడ నుండి హైదరాబాద్ మీదుగా అరుణాచలం బయలుదేరును.

ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విగ్నేశ్వరుని దర్శనం మరియు వెల్లూరు లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం జూన్ 10వ తేదీ రాత్రి అరుణాచలం చేరుకుంటు ది. వారి గిరి ప్రదర్శన పూర్తయిన తర్వాత జూన్ 11వ తేదీ సాయంత్రం బయలుదేరి జూన్ 12వ తేదీ ఉదయం శ్రీ అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం సన్నిధికి వెళుతుంది. అక్కడ దర్శనానంతరం కరీంనగర్ కు అదే రోజు సాయంత్రం చేరుకుంటుంది. తర్వాత కరీంనగర్ నుండి వేములవాడకు చేరుకుంటుంది. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీ లాగా టీజిఎస్ ఆర్టీసీ అందిస్తుంది. ఈ ప్యాకేజీ ధరను ఒక్కొక్కరికి రూపాయలు 4500/- గా సంస్థ నిర్ణయించింది. అన్ని సెస్ చార్జీలు, బార్డర్ టాక్స్ లు, టోల్ టాక్సీలు, 4 దేవస్థానములను కలుపుకొని టూర్ ప్యాకేజీగా అందిస్తుంది. పౌర్ణమి సందర్భంగా అరుణాచల గిరి ప్రదర్శనకు భక్తుల రద్దీ దృష్ట్యా వేములవాడ మరియు కరీంనగర్ నుంచి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును టీజిఎస్ ఆర్టీసీ ఏర్పాటు చేసింది. ఈ సదుపాయాన్ని అరుణాచల గిరిప్రదక్షిణ చేయాలకునే భక్తులు వినియోగించుకోవాలని ఆర్టీసీ డిపో మేనేజర్ కోరడమైనది. వేములవాడ, కరీంనగర్, సిరిసిల్ల మరియు చుట్టుపక్కల ప్రాంతాల వారు తమ దగ్గరలోని బస్టాండ్ తో పాటు సమీప టి జి ఎస్ ఆర్ టి సి రిజర్వేషన్ కౌంటర్లలో టికెట్లు బుక్ చేసుకోవచ్చు, ఈ టూర్ ప్యాకేజీ కు సంబంధించిన పూర్తి సమాచారం కోసం 9959225926,7382851826,9440521412, ఫోన్ నెంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణ పై త్వరలో పవర్ పాయింట్ ప్రదర్శన.

**76 కోట్ల రూపాయల పనులకు త్వరలో టెండర్లు.**
**భీమేశ్వరాలయంలో దర్శనాలకు ఏర్పాట్లు.**
**రాజన్న ఆలయాన్ని మూసివేయడం లేదు.**
**అత్యాధునిక వసతులతో 50 ఎకరాల్లో నూతన గోశాల నిర్మాణం.**
**వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వా విప్ ఆది శ్రీనివాస్.**
**ఆలయ విస్తరణ తదితరాంశాలను దేవాదాయ శాఖ నూతన కమిషనర్ వెంకట్రావుకు వివరించిన ఆలయ అధికారులు.**
**తిప్పాపూర్ లోని గోశాలను సందర్శించిన దేవాదాయశాఖ కమిషనర్, కలెక్టర్.**
**హాజరైన వీటీడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనులపై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వేములవాడ పట్టణవాసులు, భక్తులు, ప్రజలందరికీ అవగాహన కల్పించనున్నట్లు వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, భీమేశ్వరాలయంలో ఏర్పాట్లపై ఆలయ గెస్ట్ హౌస్ లో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశానికి వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు, వి టి డి ఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాజన్న ఆలయ విస్తరణ పై భక్తులు, వేములవాడ వాసులు, ప్రముఖులు, పండితులు అందరికీ త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు విప్ తెలిపారు. రూపాయలు 76 కోట్లతో ఆలయ విస్తరణ పనులకు త్వరలో టెండర్లును పిలవనున్నట్లు వివరించారు. రాజన్న ఆలయాన్ని మూసి వేయమని స్పష్టం చేశారు. దీనిపై ఎలాంటి అసత్య ప్రచారాలను భక్తులు నమ్మవద్దు అని సూచించారు.

స్వామివారికి నిత్య పూజలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆలయంలో పనులు చేపట్టనున్న దృష్ట్యా భక్తులకు భీమేశ్వరాలయంలో దర్శనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. భీమేశ్వరాలయంలో నిత్య కళ్యాణం షెడ్లు, భక్తులదర్శనం క్యూ లైన్లు, కోడె మొక్కుల క్యూ లైన్లు, ఆలయ ఆవరణలో షెడ్లు తదితర మౌలిక వసతుల వంటి మొత్తం ఎనిమిది అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలవనున్నట్లు వెల్లడించారు. విశాలమైన స్థలం, ఆధునిక సౌకర్యాలతో గోశాలలు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించగా స్థానికంగా స్థలం గుర్తించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

రాజన్న ఆలయ సమీపంలో కిలోమీటర్ పరిధిలో పెద్దపెద్ద భవనాలు నిర్మించవద్దని గతంలో జారీ చేసిన జీవోను 100 మీటర్లకు కుదించాలని చర్చించి సదరు జీవో సాధారణ ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని పేర్కొన్నారు.

కోడెలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి.

రాజన్న ఆలయానికి సంబంధించిన గోశాలలలోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని దేవాదాశాఖ కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గోశాల ఆవరణ కోడెలను కలెక్టర్ తో కలిపి పరిశీలించి అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. కోడెలకు పచ్చిగడ్డి ఇవ్వాలని, నాణ్యమైన దాన పెట్టాలని క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించి కావాల్సిన మందులు అందజేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో స్థపతి వల్లి నాయగన్, ఈవో వినోద్ రెడ్డి, ఈ ఈ రాజేష్, డి ఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రిని హతమార్చిన తనయుడు.





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, చందుర్తి, ( ప్రజాబలం),** సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం దేవుని తండాలో దారుణం చోటుచేసుకుంది. జటోత్ రాజేష్ (25) అనే యువకుడు తన తండ్రి తిరుపతి(40) తో ఘర్షణ పడి, తండ్రి తిరుపతిని కొడుకు రాజేష్ కారుతో ఢీకొట్టడంతో తండ్రికి తీవ్ర గాయాలయ్యాయి. తిరుపతిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. తిరుపతి మృతదేహాన్ని వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించిన పోలీసులు. చందుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

8 తరువాయి

10 పడకల డయాలసిస్ సెంటర్ ద్వారా 90 మంది కిడ్నీ ఫెయిల్యూర్ రోగులకు సేవలు అందించాము. నవ జాత శిశువుల కోసం 10 ఫోటో థెరపి యూనిట్లు ఏర్పాటు అందుబాటులో ఉన్నాయి. ఆసుపత్రిలో ఆవరణలో సీసీ రోడ్లు, సీసీ కెమెరాలు ఆయా ఎమర్జెన్సీ, ఇతర విభాగాల్లో ఆధునీకరణ పనులు పూర్తి చేసి, నూతన బోర్ వెల్ వేయించడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఇప్పటిదాకా 4 వేల 969 చెక్కుల ద్వారా రూ. 17 కోట్ల 76 లక్షల 76 వేల 700 అలాగే 248 ఎల్ఓసిల ద్వారా రూ. 4 కోట్ల 84 లక్షల 85 వేల సాయం సాయం అందజేయడం జరిగింది.

మత్స్యశాఖ: మత్స్యశాఖ ద్వారా జిల్లాలోని 324 చెరువులు, కుంటల్లో 46 లక్షల 71 వేల చేప పిల్లలను వదలడం జరిగింది. మత్స్యకారుల ప్రమాద భీమా కింద జిల్లాలోని నలుగురికి రూపాయలు 5 లక్షల చొప్పున మొత్తం 20 లక్షలు పంపిణీ చేయడం జరిగింది.

ఉద్యానవన శాఖ: ఉద్యానవన శాఖ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 123 మంది రైతులతో 331 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటించడం జరిగింది. సూక్ష్మ సేద్య పథకం కింద ఆయిల్ పామ్ ఇతర ఉద్యానవన పంటల సాగులో భాగంగా 335 ఎకరాల్లో బిందు సేద్య పరికరాలు, 65 ఎకరాల్లో తుంపర సేద్య పరికరాలు ఇవ్వడం జరిగింది. రాష్ట్రీయ ఉద్యాన మిషన్ పథకం కింద పండ్ల తోటల పెంపకం, మల్చింగ్, కూరగాయ నారు 155 ఎకరాల్లో ప్రగతి సాధించడం జరిగింది.

పశు సంవర్ధక శాఖ: ఈ శాఖ ద్వారా జిల్లాలోని 87వేల 688 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది. గత ఏడాది నవంబర్ నుంచి ఈ ఏడాది ఏప్రిల్ 30 వ తేదీ దాకా జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో పశుగణన చేపట్టి, కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించాము.

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు: నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పక్కా ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుంది. రాజన్న సిరిసిల్ల మెడికల్ కళాశాలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఇటీవల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించింది. ప్రతి మాసములో మినీ జాబ్ మేళాను నిర్వహిస్తూ హైదరాబాద్ లోని ప్రముఖ ప్రైవేటు కంపెనీలు, స్థానిక కంపెనీల్లో ఈ ఏడాది ఇప్పటి వరకు 460 మందికి ఉపాధి కల్పించడం జరిగింది.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖలు: జిల్లాలో ప్రభుత్వ ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో మొత్తం 46 వేల 655 మంది విద్యార్థులకు సన్న బియ్యంతో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందిస్తున్నాము. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫాంలు, అలాగే ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్ మెంట్ అందజేయడం జరుగుతున్నది. కులాంతర వివాహాలు చేసుకున్న జిల్లాలోని 8 జంటలకు ఒక్కొక్కరికి రూపాయలు 2 లక్షల 50 వేల చొప్పున 20 లక్షల పారితోషికం పంపిణీ చేయడం జరిగింది.

శాంతిభద్రతల పరిరక్షణ: శాంతిభద్రతల నిర్వహణ సమర్థవంతంగా జరిగితేనే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం కల్పించింది. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణతోపాటు మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చుటకు తీసుకుంటున్న చర్యలు అభినందనీయము. రుద్రంగిలో నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణానికి రూ. 2 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. జిల్లాలో నేరాల నియంత్రణ, నేరస్తుల ఆచూకీ సేకరణకు, రోడ్డు ప్రమాదాల నివారణ వాటి కారణాలు తెలుసుకునేందుకు జిల్లాలోని పలుచోట్ల సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లాలో వివిధ శాఖల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందిస్తున్నాము. నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకువెళ్లడంతో పాటు వాటి విజయవంతానికి కృషి చేస్తున్న ప్రజా ప్రతినిధులకు, ప్రభుత్వ సేవలను ప్రజలకు సమర్థవంతంగా అందిస్తున్న జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, న్యాయ అధికారులు, సిబ్బందికి, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ సమాచారాన్ని నిరంతరం చేరవేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు అభినందనలు. రాష్ట్ర అవతరణ వేడుకల సందర్భంగా మీఅందరికీ మరోసారి శుభాకాంక్షలు తెలుపుతూ ముగించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

జిల్లాలోని 110 స్వశక్తి సంఘాలకు 102 కోట్ల 45 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆద్వర్యంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన విధానం %-% రైతన్నకు నేస్తం( యథా బీజం %-% తథా సస్యం) పేరిట వానాకాలం 2025లో నాణ్యమైన వితనాలను పలువురు రైతులకు అందజేశారు. టీ ప్రైడ్ పథకం కింద 42 మంది ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు 1 కోటి 85 లక్షల సబ్సిడీ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.

శకటాల ప్రదర్శన

రవాణా శాఖ, ఆర్టీసీ ఆద్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆద్వర్యంలో అందించే సేవలు, పథకాలపై వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపరెడ్డి వేములవాడ సిరిసిల్ల ఆర్డీవోలు రాధాబాయి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి,సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్ మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించాలి.. ఎర్ర యాకన్న




**కూకట్పల్లి (ప్రజబలం) జూన్ 02:** తెలంగాణ రాష్ట్రం కోసం 1969 నుండి ఉద్యమం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగించాలని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు. సోమవారం కూకట్పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి డివిజన్ ప్రధాన రహదారిపై ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కొరకు 1969 నుండి ఉద్యమం చేసిన ఉద్యమకారులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఆశయమే నీళ్లు, నిధులు, నియామకాలే లక్ష్యంగా పనిచేసే తెలంగాణ ఉద్యమంలో అమరులైన అమరవీరులకు జోహార్లు తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ సుజాత, మీడియా ఇంచార్జి దుర్గాప్రసాద్ రావు, సభ్యులు రాజిరెడ్డి, వీరేంద్ర, కోటేశ్వరరావు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మత్యాగల ఫలితంగా సాధించుకున్నదే తెలంగాణ

**జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు,సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు**
**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 2(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి/** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం నందు ఉదయం 08:45 నిమిషాలకు జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అవతరించి 11 వసంతాలు పూర్తి చేసుకొని, నవ శకానికి నాంది పలుకతూ 12 వసంతంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు,మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి పౌరులుగా,తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు,తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాలన సౌలభ్యం కొరకు కొత్త జిల్లాలు ఏర్పడి,యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయి అన్నారు. పోలీస్ శాఖ మరింత సమర్ధవంతంగా విధులు నిర్వహించడానికి నూతన వాహనాలను అందించడం జరిగిందని,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నా భాద్యత అని ప్రతి ఒక్క పోలీసు అధికారి, యువత భావించాలన్నారు. ఎంతోమంది అమరుల ఆత్మ బలిదానాలు, మహనీయుల త్యాగ ఫలమే తెలంగాణ రాష్ట్రం అని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉండి, రాష్ట్ర అభివృద్ధి, మహనీయుల ఆశయ సాధనలో తెలంగాణ రాష్ట్ర పౌరులుగా,తెలంగాణ బిడ్డలుగా మనవంతు కృషి చేయవలసిందిగా సూచించారు,సంగారెడ్డి జిల్లా పోవలీసు శాఖ తరపున మన చుట్టూ జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్ మోసాలు, పోక్సో అత్యాచార కేసుల గురించి జిల్లా ప్రజలను కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు ఉత్తమ సేవ పతాకం అందుకున్న అదనపు ఎస్పీ ఎ. సంజీవ రావ్ ని జిల్లా ఎస్పీ అభినందించారు,అనంతరం సిబ్బందికి స్వీట్ల ను పంచిపెట్టారు,ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ ఎ.సంజీవ రావ్, అడ్మినిస్ట్రేషన్ అధికారి ఇ.కళ్యాణి, డిఎస్పి సత్యయ్య గౌడ్, ఎ.ఆర్. డిఎస్పి నరేందర్, ఎస్.బి ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ రమేష్, సంగారెడ్డి టౌన్ ఇన్స్పెక్టర్ రమేష్, ఐ. టి. సెల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, సిసియస్ ఇన్స్పెక్టర్ శివకుమార్ మరియు ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సుమన్,ఆర్.ఐ. లు రామారావ్,రాజశేఖర్ రెడ్డి,డానియెల్,డి.పి.ఓ సూపర్డెంట్ వెంకటేశం, అశోక్, మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఖ

## మణికొండలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 2 జూన్ 2025**తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మణికొండ గులాబీ దళ కుటుంబ సభ్యులందరు కలసి కట్టుగా, మేళ తాళలతో పండుగ వాతావరణాన్ని తలపించేలా స్థానిక బీ.ఆర్.ఎస్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో మర్రిచెట్టు కూడలిలో జాతీయ పతాక ఆవిష్కరణ గావించి తెలంగాణ తల్లికి మనఃపూర్వక వందనాలు సమర్పించుకుని, రాష్ట్ర సాధన కొరకై ప్రాణ త్యాగం చేసిన అమర వీరులకు మనసార జోహారులు అర్పిస్తూ వారి ఆత్మశాంతికి ఒక నిమిషం మౌనం పాటించిన తదనంతరం సీతారం ధూళిపాళ తన సందేశం ద్వారా ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతు, ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను బీ.ఆర్.ఎస్ అధినేత కే.సీ.ఆర్ చేసిన శాంతియుత పోరాటంతో స్వరాష్ట్రాన్ని సాధించు కున్నామని, స్వయం పాలనలో తెలంగాణ మొదటి ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ ఆద్వర్యంలో అభివృద్ధి బాటలో సకల జనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ పదేండ్ల కాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపు కున్నామని, అట్టి రాష్ట్ర ప్రగతికి విఘాతం చేస్తున్న ప్రస్తుత తరుణంలో అట్టి ప్రతిభను పునర్ కొనసాగించడానికి మళ్ళీ ఒకసారి ఉద్యమబాట చేపట్టడానికి రాష్ట్ర ప్రజలు కదం తొక్కితూ ముందుకు సాగవలసిన తరుణం ఆసన్నమైందని వ్యక్తం చేయడం జరిగినది. ఇట్టి శుభ తరుణంలో పార్టీ స్థానిక సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాల్లు, పార్టీ అభిమానులు, శ్రేయోభిలాషులు తది తరులు పాల్గొనీ కార్యక్రమాన్ని జయప్రదం కావించినారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**పరకాల నియోజకవర్గ ప్రతినిధి (ప్రజా బలం) జూన్ 2** : సోమవారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మరియు అమర ధామం వద్ద నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దశాబ్దాల నిరీక్షణ ఫలితం ఎన్నో ప్రాణ త్యాగాలకు సమాధానం మన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో కొట్లాడు తెచ్చుకున్న మన తెలంగాణలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు.ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ లోని ప్రధాన అంశాలపై



బడుగు బలహీన వర్గాల, దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారి యొక్క ఆర్థిక అభివృద్ధితోపాటుగా అదేవిధంగా తెలంగాణ యొక్క రెవెన్యూ పెంచుతూ అభివృద్ధి,సంక్షేమ పథకాలతో ముందుకు వెళు_న్నామన్నారు.ఇది మీ ప్రజా ప్రభుత్వం, ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారాలను త్రిప్పి కొట్టాలని అన్నారుగత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలకుల నిర్వాహకం వల్ల గాని అవినీతి వల్ల ఆంధ్ర నాయకత్వాని కంటే ఎక్కువగా కెసిఆర్ కుటుంబం దోచుకుతిన్నారని అన్నారు.16వేల కోట్ల మిగులు బడ్జెట్తో ఏర్పడిన రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చారన్నారు.ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ స్ఫూర్తిని కాపాడే విధంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.



**ములుగు జిల్లా ప్రతినిధి ( ప్రజాబలం) జూన్ 2:** జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.

జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.



ఈ సందర్భంగా మంత్రి ప్రజలను ఉద్దేశిస్తూ జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి వివరించారు. అనంతరం ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు.

ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు అర్పించిన త్యాగధనులకు ఘనంగా నివాళులు అర్పించారు.

అనంతరం మంత్రి సీతక్క

1. ఇందిరామ్మ ఇండ్లు – ఒంటరి మహిళలు, వితంతువు, పిడబ్ల్యుడి (15) సభ్యులకు,
2. భు భారతి ప్రొసీడింగ్స్ (10) మంది లబ్ధిదారులకు,
3. ఫౌండేషన్ విత్తన సీడ్స్ మినీ కిట్స్ పంపిణీ.
4. SHG మహిళా సమూహాల జంబో చెక్కుల పంపిణీ
5. TGPSC- ప్రశంసల పంపిణీ చేశారు.

ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరిష్, ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఏ ఆర్ అదనపు ఎస్ పి సదానందం, ఆర్డీఓ వెంకటేష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు
## జెండా ఆవిష్కరించిన గ్రామపంచాయతీ సెక్రటరీ అరవింద్




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 2 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, ఆందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండల పరిధిలో గల పలు గ్రామాలలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, పుల్కల్ మండలం సూరెడ్డి ఇటిక్యాల గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ సెక్రటరీ అరవింద్, జెండా ఆవిష్కరించగా, గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో అంగన్వాడి టీచర్లు, బి శాంతమ్మ, దుర్గాబాయి, అంగన్వాడి ఆయాలు టీ, రేఖ,ఎం, దత్తమ్మ,జండా ఆవిష్కరించారు, అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ కాంగ్రెస్ పార్టీ




నాయకులు గ్రామ పెద్దలు, మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసి, రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు, తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో పునరంకిత మౌదామని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గంగిరెడ్డి గారి ప్రతాపరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బంజే రాచప్ప, నాయకులు కలాలి సురేందర్ గౌడ్, మాచిరెడ్డిగారి చెన్నారెడ్డి, మాచిరెడ్డిగారి మధు, టీ, దశరథ్, బంజ శ్రీశైలం, గంగన్న గారి శివయ్య, గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు, సాకలి శంకర్, భూమక్కల దాసు, జంగిలి పోచయ్య, తదితరులు పాల్గొన్నారు...

# దశాబ్దాల తెలంగాణ ప్రజల కల కాంగ్రెస్ పార్టీ, తల్లి సోనియమ్మ వల్లనే సాధ్యమైంది

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి జూన్02 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన అని, రాష్ట్ర సాధన కోసం ప్రత్యక్షంగా , తెలంగాణ ప్రజల మనోభావాలను మానవతా దృక్పథంతో అర్థం చేసుకుని నాటి కాంగ్రెస్ పార్టీకేంద్ర ప్రభుత్వం, తల్లి సోనియమ్మ దయవలన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ప్రజల దశాబ్దాల కల నెరవేరిందని, మాజీ జెడ్పిటిసి డిసిసి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ అన్నారు జూన్ 2వ తారీఖున తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ కామేపల్లి మండల కేంద్రంలోని ఎమ్మార్వో, ఎండిఓ, ఐకెపి వెలుగు, ఏవో తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగిన రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాల్లో మరియు ముచ్చర్ల %ఇ%రోడ్డులో నూతనంగా ఏర్పాటైన పురుగుమందుల దుకాణము ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1956లో జరిగిన ఆంధ్ర తెలంగాణ పెద్దల ఒప్పందమును ఆంధ్ర నాయకులు ఉల్లంఘించడం వలన తెలంగాణకు సాగునీటి వనరులలో, ఉద్యోగ అవకాశాలలో, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల లో తీరని అన్యాయం జరగటం వలన 1969 లో తొలి దశ తెలంగాణ ఉద్యమం జరిగిందని, నాటి నుండి 1200 మందికి పైగా విద్యార్థులు అమరవీరులయ్యారని, రాజకీయ కుట్రల వలన ఆ ఉద్యమం ఆగిపోయిందని, తరువాత 2000 సంవత్సరం తర్వాత మలిదశ తెలంగాణ ఉద్యమం చేపట్టడం జరిగిందని, శ్రీకాంతాచారి లాంటి నిరుద్యోగులు తెలంగాణ కోసం 300 మందికి పైగా బలిదానం చేశారని, కార్మికులు కర్షకులు ఉద్యోగులు, అధికారులు ఒకే



తాటిపై నిలిచి మా తెలంగాణ మాకు కావాలని పెన్ డౌన్ కార్యక్రమం, సకలజనుల సమ్మె తదితర కార్యక్రమాల వల్ల ప్రభుత్వాన్ని నిలదీయడంతో, సమస్యను అర్థం చేసుకున్న సోనియమ్మ చలవతో 2014 ఫిబ్రవరి 18 వ తారీఖున ప్రత్యేక తెలంగాణ బిల్లును లోక్ సభలో, తర్వాత రాజ్యసభలో ఆమోదించటం జరిగిందని తెలిపారు. ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా పతనమవుతుందని తెలిసినా తెలంగాణ కోసం త్యాగం చేసిన తల్లి సోనియమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని తెలిపారు. జూన్ 2,2014 న ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం 3లక్షల కోట్ల మిగులు బడ్జెట్ తో ఉన్నది. కానీ గత పాలకుల నిర్లక్ష్యం వలన, చేసిన అరాచకాలు దోపిడీల వలన 10 సంవత్సరాల కాలంలో ఏడు లక్షల కోట్ల అప్పుతో వెనకబడిపోయింది. ఉపయోగంలో లేకుండా కొన్ని ప్రాజెక్టులను, పథకాలను పెట్టి అధికారులు నాయకులు దోచుకున్నారని, నిరుద్యోగం పేదరికం మాత్రం అంతే ఉన్నదని, వలసలను అరికట్ట లేకపోయిందని, ఉద్యోగాలు లేక నిరుద్యోగుల జీవితాలు ఇంకా రోజురోజుకి కష్టతరం అయ్యాయని విమర్శించారు. ఈ సమయంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి హయాంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల అభివృద్ధికి సంక్షేమానికి రైతాంగ అభివృద్ధికి, ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపడానికి విద్య వైద్యం కొరకు ఎంత ప్రయత్నాలు చేస్తూ ఉన్నది. దానిలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, మరియు మేనిఫెస్టోలో ప్రకటించకుండానే రాజు యువ వికాసం కింద నిరుద్యోగులకు రుణాల మంజూరు, రేషన్ షాపులలో సన్న బియ్యం ఇంకా బీసీల కు కులగణన జరిపించి 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ రిజర్వేషన్లు లాంటి బృహత్తర కార్యక్రమాలు దేశంలో ఎక్కడా లేని విధంగా సంచలనాత్మకమైన నిర్ణయాలు తీసుకొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ కామేపల్లి ఎమ్మార్వో ఎండిఓ ఏవో, వెలుగు సీసీలు, కొమ్మనేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి, వెటర్నరీ సిబ్బంది, ధరావత్ లాలూ నాయక్, అంబడిపూడి సత్యనారాయణ,మేకల మల్లికార్జునరావు, బాదావత్ నాగరాజు, వంశీ, మాన్ సింగ్ పాటిబండ్ల ప్రసాదు, దేరంగుల తిరపయ్య రాయల నాగ శంకర్, బండి ఉపేందర్, అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్స్ మరణించిన నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూన్ 02 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి కన్నెపల్లి గ్రామానికి చెందిన బొరె మహేశ్ ప్రమాదవశాత్తు ఆక్సిడెంట్ అయి మరణించడం జరిగింది. మంగళవారం రోజున అతని కర్మ,సందర్భంగా కన్నెపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గడికొప్పుల రజిని-సురేందర్ తన వంతు సహాయంగా 25 కేజీల బియ్యం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సాట్ల పొచ్చన్న, తోట లచ్చన్న ముత్తె మల్లేష్,బొరే పొచ్చన్న,మూగల రాజయ్య,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జోగిపేట డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఇబ్బందులు పట్టించుకోని అధికారులు




**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ( జూన్ 02 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా ఆందోల్- జోగిపేట, మున్సిపాలిటీ పరిధిలో గల జోగిపేటలో గల పేరుకే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు , మొత్తం నాసిరకం పనులు వాటిని పట్టించుకునే అధికారులే లేరు, వర్షాకాలం వచ్చిందంటే పరిస్థితి అయోమయం,, గత (బిఆర్ఎస్) ప్రభుత్వ హయాంలో మంజూరైనటువంటి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో, అనేక సమస్యలు తలెత్తుతున్నాయి, ప్రజలు కాలనీలోకి రావాలంటే భయాందోళనకు గురవుతున్నారు, రోడ్లు సరిగా లేకపోవడం, రాత్రి వేళలో విద్యుత్ దీపాలు వస్తూపోతూ ఉంటాయి, కరెంట్ ఎక్కువ తక్కువ అవడంతో, ట్రాన్స్ఫారాలు సరిగా పనిచేయడం లేదు, మరియు కాలనీ మొత్తం పిచ్చి మొక్కలు లేవడంతో, దోమలు మరియు ఇతర విషసర్పాలు తిరుగుతున్నాయి, ఇదే అవకాశం గా తీసుకున్న దొంగలు, కాలనీలో పెట్రోల్ దొంగతనాలు చేస్తున్నారు, (బిఆర్ఎస్) ప్రభుత్వం గత మూడు సంవత్సరాల క్రితం, ఉండడానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఇల్లు ఇచ్చింది, అందులో నిత్యం సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు, వర్షాకాలం రాగానే, టీవీలు,ఫ్రిజ్లు, కాలిపోతున్నాయంటూ, పలుమార్లు లైన్మెన్ కి తెలిపిన పట్టించుకోవడం లేదంటూ, ఇకనైనా అధికారులు స్పందించి తమ సమస్యలకు పరిష్కారం ఇవ్వాగలరని కోరుతున్నారు....

# జిల్లా టీఎన్జీవోస్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి జూన్ 2 (ప్రజాబలం)** ఖమ్మం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యములో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా తెలంగాణ ఉద్యోగుల సాధనలు, సమస్యలు మరియు రాష్ట్ర అభివృద్ధిలో వారి కీలక పాత్రను గుర్తు చేశారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యోగులు చేసిన త్యాగాలు మరియు పోరాటాలు గుర్తుచేస్తూ %చీ+ూం% యూనియన్ తరుపున ఈ సందర్భంగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని గుంటుపల్లి ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ డి.ఏలు ,పెండింగ్ బిల్స్ క్లియర్ చేయడం, పిఆర్సి అమలు, పదోన్నతులు, పని వాతావరణంలో మెరుగుదల, మరియు ఉద్యోగులకు ఆరోగ్య పథకం అమలు ఉద్యోగుల సంక్షేమానికి కీలకమని టిఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షుడు గుంటుపల్లి ఈ సందర్భంగా పేర్కొన్నారు. టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగులు అనన్యమైన కృషి చేస్తున్నారని, వారి సేవలు రాష్ట్ర ప్రగతికి ఒక బలమైన స్తంభంగా నిలుస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ఎంతో కృషి చేస్తున్న ఉద్యోగుల సంక్షేమానికి కూడా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.



రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, వారి సంక్షేమానికి మరింత కట్టుబడి ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను సాకారం చేయడంలో ఉద్యోగులు తమ వంతు కృషి కొనసాగిస్తారని యూనియన్ నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ వలపు వెంకన్న, అసోషియట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్ తో పాటు జిల్లా కార్యవర్గ సభ్యులు, ఖమ్మం నగర కార్యవర్గ సభ్యులు, మహిళా కార్యవర్గ సభ్యులు, వివిధ ఫోరమ్ కార్యవర్గ సభ్యులు మరియు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనము గా జరుపుకున్నారు

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 2 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, ఆందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ మండల పరిధిలో గల పలు గ్రామాలలో, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు, పుల్కల్ మండలం సూరెడ్డి ఇటిక్యాల గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ సెక్రటరీ అరవింద్, జెండా ఎగురవేయగా, గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో అంగన్వాడి టీచర్లు, బి శాంతమ్మ, దుర్గాబాయి, అంగన్వాడి ఆయాలు టీ, రేఖ, ఎం దత్తమ్మ,జండా ఎగరవేశారు, అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు, మాట్లాడుతూ, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేసి, రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు, తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో పునరంకిత మౌదామని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గంగిరెడ్డి గారి ప్రతాపరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బంజే రాచప్ప, నాయకులు కలాలి సురేందర్ గౌడ్, మాచిరెడ్డిగారి చెన్నారెడ్డి, మాచిరెడ్డిగారి మధు, టీ, దశరథ్, బంజ శ్రీశైలం, గంగన్న గారి శివయ్య, గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు, సాకలి శంకర్, భూమక్కల దాసు, జంగిలి పోచయ్య, తదితరులు పాల్గొన్నారు...

# గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 02** :గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తనం లాభసాటి వ్యవసాయానికి సోపానం అని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్, పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ,జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల,బెల్లంపల్లి నియోజకవర్గాల శాసనస భ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,గడ్డం వినోద్,నోడల్ అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి కల్పన లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ సహకారంతో ఈ సంవత్సరం నాణ్యమైన విత్తనం - రైతన్నకు నేస్తం నినాదంతో వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిక చేసిన రైతులకు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వ ఆలోచన ప్రకారం ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు అందజేయబడుతుందని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తి అయిన విత్తనాన్ని తోటి రైతు సోదరులకి తక్కువ ధరకే అందజేయాలని,ఎంపిక చేయబడిన రైతులకు విత్తన ఉత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారుల ద్వారా సలహాలు, సూచనలు ఇవ్వడం ద్వారా రానున్న 2,3 సంవత్సరాలలో ప్రతి గ్రామాన విత్తన స్వయం సమృద్ధి సాధించడమే ఈ కార్యక్రమ లక్ష్యమని, తద్వారా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయమని తెలిపారు.రైతు సోదరులు ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశ్యాన్ని గుర్తించి సహకరించాలని,విత్తనం వేసినప్పటి నుండి కోత వరకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలని, రైతు స్థాయిలో విత్తనోత్పత్తి చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ వర్సిటీలో రూపుదిద్దుకున్న నాణ్యమైన విత్తనాన్ని గ్రామ గ్రామానికి తీసుకువెళ్తున్న వర్సిటీ శాస్త్రవేత్తల ప్రయత్నం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత, బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త నాగరాజు, మండల వ్యవసాయ అధికారులు మహేందర్, కృష్ణ,రజిత,ఎంపిక చేయబడిన రైతులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్వంత ఇంటి కలను సాకారం చేస్తున్నా ఇందిరమ్మ ప్రభుత్వం



**పజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూన్ 02:** మంచిర్యాల నియోజకవర్గం మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని మంచిర్యాల కు చెందిన 509 మంది లబ్దిదారులకు మరియు నస్పూర్ కు చెందిన 529 మంది లబ్ధిదారులకు మరియు హాజీపూర్ కు చెందిన 162 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ...ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లును ఇస్తామని చెప్పి మాటను నిలబెట్టుకొని మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలో ఈ రోజు మొత్తం1,193 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇల్లును ఇచ్చామని చెప్పారు.మంచిర్యాల నియోజకవర్గానికి ఇప్పటి వరకు మొత్తం 3,098 ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రెడ్డి కి ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్కకి, రాష్ట్ర రెవెన్యూ ,గృహ నిర్మాణం %ు% సమాచార శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఈ కార్యక్రమంలో సంబంధింత అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతి నిధులు,మండల నాయకులు,మహిళా నాయకురాలు,యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని సోమవారం రోజున దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారి కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు కమిషనర్ దంపతులకు వేదొక్త ఆశీర్వాదం అందించగా, అనంతరం ఈవో కే. వినోద్ రెడ్డి శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. ఆయన వెంట ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 3 కోడెల మరణం, మరో 6 కోడెల పరిస్థితి విషమం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి.

## రాజన్న గోశాలలో ప్రస్తుతం 16 కోడెలకు అనారోగ్యం.

## అకాల వర్షాలు, అనారోగ్య పరిస్థితుల కారణంగా కోడెలు మృత్యువాత.

## రాజన్న గోశాల లోని కోడెల హెల్త్ బులిటెన్ విడుదల చేసిన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం),** రాజన్న గోశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న మరో మూడు కోడెలు మరణించాయని,6 కోడెల పరిస్థితి విషమంగా ఉందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

అకాల వర్షాలు అనారోగ్య పరిస్థితుల కారణంగా తిప్పాపూర్ లోని గోశాలలో మొదట ఎనిమిది కోడెలు మరణించగా, జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమై ఐదు వెటర్నరీ డాక్టర్ లతో కూడిన 12 మంది వైద్య బృందం ఏర్పాటు చేసి గోశాల లోని పశువులను పరిశీలించడం జరిగింది.

రెండవ రోజు అనారోగ్య కారణంతో మరో ఐదు కోడెలు మరణించాయి, అనారోగ్యం పాలైన 20 పశువులను ప్రత్యేకంగా చికిత్స అందించి వాటిలో 16 పశువుల ప్రాణాలు రక్షించామని, రెండవ రోజు మరో నాలుగు కోడెలు మరణించాయని తెలిపారు.

ఆదివారం సాయంత్రం నుండి సోమవారం వరకు మరో మూడు కోడెలు మరణించాయని, గోశాలలో ఉన్న1300 పశువులలో మరో నాలుగు కోడెలు అనారోగ్యం పాలయ్యాయని, ప్రస్తుతం మొత్తం 16 పశువులు అనారోగ్యంతో బాధపడుతున్నాయని వీటిలో ఆరు కోడెల పరిస్థితి విషమంగా ఉందని, వీటిని బ్రతికించేందుకు వెటర్నరీ డాక్టర్ల బృందం తీవ్రంగా కృషి చేస్తున్నారని, అవసరమైన ఫ్లూయిడ్స్, మందులు అందిస్తున్నారని, వైద్యులు అందించే చికిత్సకు ఆ కోడెలు స్పందించడం లేదని తెలిపారు.

గోశాలలో మొత్తం 20 కోడెలు అనారోగ్య పరిస్థితులలో మరణించాయని, ప్రస్తుతం 16 కోడెల అనారోగ్యంతో ఉన్నాయని, ఐదు వెటర్నరీ వైద్యుల బృందాలు గోశాలలో ఉండి సేవలందిస్తున్నారని, మిగిలిన కోడెలు ఆరోగ్యంగా ఉన్నాయని అన్నారు. పచ్చి గడ్డి సరఫరా చేసే కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి రోజు సరఫరా చేసే ఒక ట్రాక్టర్ పచ్చి గడ్డికి బదులు, నేటి నుంచి ప్రతి రోజు 10 టన్నుల ( ఐదు ట్రాక్టర్) ల పచ్చి గడ్డి వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను రాజన్న స్వామి భక్తులు నమ్మవద్దని, కోడెల ఆరోగ్య సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ.

## తెలంగాణ చౌక్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన చల్మెడ.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ అని, ఆనాడు కెసిఆర్ కొట్లాడి తీసుకువచ్చిన స్వరాజ్యంలో కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో ప్రజల సుభిక్షంగా ఉన్నారని, ఆనాటి రోజులు మళ్ళీ రావాలని ప్రజలు కోరుకుంటూ జూన్ రెండున సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను తెలంగాణ చౌక్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రదాత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ స్వరాష్ట్రం వస్తేనే మన బతుకులు బాగుంటాయని ఆయన భావించి 2001లో పార్టీని స్థాపించి సుదీర్ఘకాలంగా 13 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ తీసుకువచ్చారన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. కెసిఆర్ 10 ఏళ్ల పాలన తర్వాత అబద్ధాల హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి వారిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుంది అన్నారు. ప్రజలు మేము మోసపోయామని మళ్లీ ఎన్నికలు వస్తే తెలంగాణ తీసుకు వచ్చిన కేసీఆర్ నే ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, రాజు, సెస్ డైరెక్టర్ హరిచంద్ర రావు, మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, సిరిగిరి చందు, నాయకులు నీలం శేఖర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజు, అంజాద్, చేపూరి రవీందర్, మాడిశెట్టి కృపాల్, వెంకట్ రెడ్డి, వాసాల శ్రీనివాస్, మల్లేశం, వేములవాడ రూరల్ మండలం అధ్యక్షుడు గోస్కుల రవి, నాయకులు మేకల రవి, ఆర్ సి రావు, గడ్డం హనుమాన్లు, సుంకపాక రాజు, సత్యం, పోతు అనిల్ కుమార్, సందీప్, మధు, తీగల దేవరాజు, హరీష్, రాకేష్, దిలీప్, సాయి, ఫెరోజ్, అసదు, ఉమర్, రఫీ, మాజీ సర్పంచులు సుమన్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు, అభిమాను లు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

## రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారుతుంది.

## కొనరావుపేట మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, కోనరావుపేట, ( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫిరోజ్ ఫాషా మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ నియోజకవర్గ అభివృద్ధిలో దూసుకుపోతుంది అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికి దిక్సూచిగా మారుతుందని, అభివృద్ధి సంక్షేమం రెండు జోడెద్దుల పరిగెడుతుందని ఫిరోజ్ పాషా కొనియాడారు. తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా నీళ్లు, నిధులు, నియామకాల ఆకాంక్షలు నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని, నిరుద్యోగులకు పెద్దపీట వేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 65 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ యువత ఆకాంక్షలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేరుస్తుందని పాషా తెలిపారు. ఆది శ్రీనివాస్ నాయకత్వంలో మండలం అభివృద్ధి వైపు బాటలు వేస్తూ, కోనరావుపేట మండలం కోనసీమగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు భాషెట్టి నాగరాజు, అజీమ్ పాషా, మందాల లింబయ్య, నాయకులు చేపూరి గంగాధర్, గొట్టే రుక్మిణి, చందనగిరి గోపాల్, బండెల సదానందం, దేవరకొండ నరసింహ చారి, బోయిని దేవరాజు, అవధూత శ్రీధర్, కార్రెట్ల రమేష్ రెడ్డి, రాస రవీందర్ రెడ్డి, ముధం ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాజీపేటలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి భూమి పూజ.

## పేదల కలను సహకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.



**వేములవాడటౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం హ నుమాజిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి సోమవారం రోజున భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా గృహ నిర్మాణం సాధ్యమవుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శివరాత్రి రేణుకకు తొలి ఇల్లు కేటాయించబడగా, ఆమె చేతుల మీదుగా సోమవారం రోజున భూమి పూజ జరిపారు. దీనికి సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ కు హనుమాజీపేట గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కార్యదర్శి, పలువురు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు. పేదల కలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని వారు పేర్కొన్నారు.

# వేములవాడలో సిపిఐ పట్టణ, రూరల్ మండలం మహాసభలు.

## నూతన కమిటీల ఎన్నికలు, ప్రజా పోరాటాలకు సిద్ధం, సిపిఐ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ పట్టణ మరియు రూరల్ మండలం సిపిఐ మహాసభలు గుమ్మి పుల్లయ్య భవన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్జి వేణు, సీనియర్ నాయకులు మంత్రి చంద్రయ్య హాజరయ్యారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను సిపిఐ సీనియర్ నాయకురాలు కె.వి అనసూయా ఆవిష్కరించగా, పార్టీ జెండాను వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి కదారి రాములు ఆవిష్కరించారు. మహాసభల అధ్యక్షతన కేవీ అనసూయ, కోకాపల్లి శాంత, పండుగ పోచ మల్లు నిర్వహించారు. అనంతరం వేములవాడ పట్టణ సిపిఐ కమిటీ ఎన్నికలు నిర్వహించగా, ఎల్లా దేవరాజును పట్టణ కార్యదర్శిగా, కోకాపల్లి శాంతను సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. పార్టీ పట్టణ కార్యవర్గ సభ్యులుగా కదారి రాములు, కేవీ అనసూయ, గాజుల పోశెట్టి, కుమ్మరి చిన్న కొమురయ్య, కోరేపు శ్రీను ఎంపికయ్య రు.

అలాగే వేములవాడ రూరల్ మండలం కమిటీ ఎన్నికలలో శ్రీ రాముల నరసయ్య ను కార్యదర్శిగా, పండుగ పోచమల్లును సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా పండుగ చంద్రయ్య, పండుగ అంజయ్య, మెతుకు లచ్చన్న ఎంపికయ్యారు.

ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గుంటి వేరు మాట్లాడుతూ చత్తీస్గఢ్ లో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మారణ హెూమం సృష్టిస్తుంది. శాంతి చర్చలకు ఆసక్తి చూపించిన వారిని చంపడం అంటే ప్రజాస్వామ్యాన్ని అపహా సించడమే, అని అన్నారు. బడ కంపెనీలకు సహజ వనరులను దారా దత్తం చేసేందుకు కేంద్రం ధమనకాండ కు పాల్పడుతుందని ఆయన మండిపడ్డారు. ఈ కొత్త కమిటీలు ప్రజా పోరాటాలకు సిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా భూమిలేని దళితులకు భూముల పట్టాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం పోరాటాలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా స్థాయిలో మహాసభలు జూన్ 13 -14 తేదీలలో సిరిసిల్ల లహరి ఫంక్షన్ హాల్లో జరుగుతాయని తెలిపారు. రాష్ట్ర మహాసభలు ఆగస్టు 19 -22 మధ్య మేడ్చల్లో, జాతీయ మహాసభలు పంజాబ్ లోని చండీగఢ్ లో నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో దుండ్రపల్లి రవీందర్, పందుల మల్లేశం, మచ్చ మల్లయ్య, రాజు, కొమురయ్య, బాలరాజు, లచ్చయ్య, చంద్రయ్య, కల్లేపల్లి నర్సయ్య, శ్రీనివాస్, భూమయ్య, నరసయ్య, మల్లేశం, దేవా, రమేష్, రాజయ్య, అంజయ్య తదితర 50 మంది సిపిఐ ప్రముఖులు పాల్గొన్నారు.

# కొర్విచెల్మ లో తెలంగాణ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూన్ 02:** తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం లను మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామం లో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దండేపల్లి మండల వ్యవసాయ అధికారి గొర్ల రంజిత్ కుమార్ పాల్గొన్ని గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు జెండావిష్కరించారు.అనంతరం కొర్విచెల్మ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పేపర్ స్ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ముద్దసాని వేణు,ముత్తే వెంకటేష్,మల్యాల చంద్రమౌళి, మకారుకూరి సత్యం, మోటాపలుకుల కమలాకర్,కేడిక రఘుపతి కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com